# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 20, నవంబర్ 2023 | 16 పేజీలు




## ఈ నెల 21,22 తేదీలలో శిక్షణా కార్యక్రమాలు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



16లో...



# భువనగిరిలో ప్రచార హోరు

- భువనగిరి ఖిల్లాపై ఏ పార్టీ జెండా ఎగురనుంది
- గెలుపే ధ్యేయంగా పార్టీల వ్యూహాలు
- బరిలో 19 మంది అభ్యర్థులు
- ప్రధాన పోటీ మూడు పార్టీల మధ్యనే









**బీబీనగర్/ భువనగిరి / వలిగొండ / భూదాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :** గెలుపే ధ్యేయంగా పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. తమ వాణిని ప్రజల ముందు వినిపించడానికి కేవలం 10 రోజులు మాత్రమే సమయం మిగిలి ఉంది. ఎన్నికల్లో ప్రధాన ఘట్టాలైన టికెట్ల కేటాయింపు, నామినేషన్ల పర్వం, పరిశీలన, ఉప సంహరణ, ప్రక్రియలు ముగియడంతో అభ్యర్థులు ఇక నుంచి ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమవుతున్నారు. ప్రస్తుతం పల్లెబాట పట్టారు. ప్రచారానికి 10 రోజులే మిగిలి ఉండటంతో రపచారం హోరెత్తించనున్నారు. ఓటు వేటలో ముందుండాలని ప్రచార పథాలను పరుగులు పెట్టిస్తున్నారు. ఇప్పటి వరకు అనుసరించిన వ్యూహాలను మార్చి ఈ మిగిలిన ఎసమయాన్ని గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

వివరాలు 2లో..



## కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు

**నూరుశాతం ఉత్తీర్ణత లక్ష్యం**

**నడిగూడెం, ప్రభాతవార్త:** పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయి. ఈ విద్యా సంవత్సరంలో కూడా నూరుశాతం ఉత్తీర్ణత సాధించేందుకు గాను జిల్లాస్థాయిలో విద్యాశాఖ అధికారులు ముందుగానే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. నవంబర్ 6న జిల్లా వ్యాప్తంగా ఉదయం వేళల్లో పాఠశాల ప్రారంభ సమయానికి ముందు గంటసేపు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. టైం టేబుల్‌ను ఏర్పాటు చేసుకుని అందుకు అనుగుణంగా తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం 8.30గంటల నుంచి 9.30 వరకు తరగతులు కొనసాగుతున్నాయి.

2వ పేజీలో...

వివరాలు 2లో..



ఎన్నికల ప్రచారంలో ఆకర్షణగా నిలిచిన పాటలు

ప్రచారంలో కళాకారులకు కలిగిన ఉపాధి

## పాటలతో మారు మోగుతున్న ఊరువాడా

**ప్రభాతవార్త సూర్యాపేట :** ఎన్నికల ప్రచార గడువు సమీపిస్తుండటంతో వివిధ పార్టీల అభ్యర్థుల ప్రచార జోరు ఊపదుకుంది. ప్రచార రథాలు, పాటలతో ఊరువాడా మారు మ్రోగుతున్నాయి. ఎక్కడ చూసిన ప్రచార రథాలకు మైక్‌లను ఏర్పాటు చేసి గ్రామ, పట్టణ వీధుల్లో ప్రచారం నిర్వహిస్తుండటంతో కళాకారులు పాడిన పాటలు ఆకర్షణగా నిలిచాయి. ఎన్నికల ప్రచార వేళ కళాకారులకు ఉపాధి కలిగింది. పాలకులు ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలను పాటల రూపంలో ఆలపిస్తుండటంతో ప్రతి ఒక్కరూ చెవుల నిక్కబొడిచి వింటున్నారు. ప్రధాన కూడళ్లల్లో ప్రచార రథాలను కొంతసేపు నిలిచి జనాలకు పాటలను వినిపిస్తున్నారు.

# భువనగిరిలో ప్రచార హోరు

మొదటి పేజీ తరువాయి

భువనగిరి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, బిజెపి అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఒక్కొక్కరిది ఒక్కో వ్యూహంతో ప్రచారం హోరెత్తటంతో ఒక్కో పార్టీ, ఒక్కో అభ్యర్థి ఒక్కో వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ప్రధానంగా అధికార పార్టీ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి మలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూనే తాజా మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఇదే సమయంలో ప్రతిపక్ష పార్టీలపై ఆరోపణలు గుప్పిస్తున్నారు. అధికార పార్టీ అభ్యర్థులకు ఏ మాత్రం తీసిపోకుండా కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తున్నారు. తెలంగాణ ఇచ్చింది తామేనని, మాతోనే అభివృద్ధి సాధ్యమని చెప్పుకుంటున్నారు. ఎమ్మెల్యే పనితీరు, ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపుతూ ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. రెండు పార్టీలు ప్రచారంలో దూసుకుపోతున్నాయి. అయితే బిజెపి మాత్రం ప్రచారంలో ఇంకా వెనుకబడే ఉంది. ఇప్పటికే అధికార విపక్ష పార్టీలో మిగిలిన నాయకులకు బుజ్జగింపులు చేస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ముఖ్యనేతలు కొందరు అలకపాన్పుపై ఉండగా వారిని ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులే రంగంలోకి దిగి బుజ్జగింపులు ముమ్మరం చేశారు. కొందరిని ప్యాకేజీలతో ప్రపన్నం చేసుకుంటుండగా, మరి కొందరికి భవిష్యత్తులో పదవుల ఆశ చూపి పార్టీలోకి తిరిగి చేర్చుకుంటున్నారు. మూడు ప్రధాన పార్టీల అభ్యర్థుల కుటుంబ సభ్యులు సైతం ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఎన్నికల్లో కొన్ని విషయాల్లో ఎక్కువ శాతం తమ కుటంఉబ సభ్యులను నమ్మినట్లుగా నాయకులను నమ్మడం లేదు అని ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉండగా ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు ఆయా పార్టీలకు చెందిన రాష్ట్ర ముఖ్య నాయకులతో రోడ్‌షోలు నిర్వహిస్తున్నారు. బిజెపి పార్టీ తరపున వలిగొండలో ఈటెల రాజేందర్ రోడ్‌షోలో పాల్గొని ప్రచారం నిర్వహించారు. బిజెపి అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి నిర్మించిన రాజ్ కార్ సినిమా సంబంధించిన వారు ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ తరపున ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కేటిఆర్‌తో వలిగొండ మండలంలో రోడ్‌షో నిర్వహించనున్నారు. అలాగే భువనగిరి పట్టణంలో హరీష్‌రావుతో రోడ్‌షో ద్వారా ప్రచారం నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్దం చేసుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి సైతం ఎన్నికల ప్రచారంలో రాష్ట్రంలోని సీనియర్ నాయకులను ప్రచారంలో దింపేందుకు సమాలోచనలు ఉన్నట్లు తెలుస్తుంది. మూడు ప్రధాన పార్టీల అభ్యర ఉధలతో పాటు ఇతర పార్టీ అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులు ప్రచారాన్ని తమదైన శైలిలో కొనసాగిస్తున్నారు. ఈ సారి భువనగిరి నియోజవకర్గంలో మూడు ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు ఉద్దండులే అని చెప్పడంలో సందేహం లేదు. అధికార పార్టీకి చెందిన అభ్యర్థి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మూడో సారి తనదే గెలుపని హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఈ సారి రాష్ట్రంలో కాంగ్రెస్ హేవా కొనసాగుతుందని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన ఆరు గ్యారంటీల పథకాలతో తాను గెలువడం ఖాయమన్నా ధీమా వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను నమ్మొద్దని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు తాను గెలిస్తే నియొజకవర్గంలో చేసే అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తున్నారని ఈ సారి గెలుపు బిజెపి పార్టీదేనని భువనగిరి ఖిల్లాపై బిజెపి జెండా గెఉరవేయడం ఖాయమన్నారు. నియోజవకర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు తమదైన శైలిలో ప్రచారాలు చేస్తూ గెలుపు తమదేనని గట్టిగా తమ మనోగతాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి ఏ పార్టీ భువనగిరి ఖిల్లాపై జెండా ఎగుర వేస్తుందో ఇంకో 13 రోజులు వేచి చూడాల్సిందే.

# పాటలతో మారు మోగుతున్న ఊరువాడా

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుత పాలకులు గత పాలకులు సైతం ఎన్నికల్లో పోటీ చేస్తున్న నేపథ్యంలో వారు చేపట్టి పూర్తి చేసిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను సైతం పాటల రూపంలో ప్రచార హోరు కొనసాగిస్తున్నారు. 2014, 2018లో జరిగిన ఎన్నికల ప్రచారాన్ని, ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రచారాన్ని పోల్చుకుంటే కొత్త తరహాలో పాటలను తయారు చేసి ప్రజలను చైతన్య పరుస్తున్నారు. ఆయా పార్టీల ఎజెండాలను సైతం పాటల రూపంలో జనంలోకి తీసుకెళ్లుతున్నారు. తెలంగాణ కవులు, కళాకారులు సైతం పాటలను రాసి ఆలపిస్తుండటంతో ప్రతి ఒక్కరూ ఆసక్తిగా వింటున్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరుల త్యాగాలు ప్రతిబింబించేలా పాటలతో ప్రజల్లో చైతన్యం నింపుతున్నారు. ప్రస్తుతం వివిధ పార్టీల నుండి ఎంతో మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. పలుచోట్ల ద్విముఖ, త్రిముఖ, చతుర్ముఖ పోటీలు జరుగుతున్నాయి. ఏ ఒక్క అభ్యర్థి కూడా ప్రచారంలో తీసిపోలేదంటూ ప్రచారాన్ని ముమ్మరం చేసి చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు పాటల రూపంలో వివరిస్తున్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఆయా గ్రామాల్లో ప్రచార సభలు నిర్వహించి చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియపర్చి తిరిగి ఓటువేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఆ తరువాత ప్రచార రథాలను ప్రచార ఆయుధాలుగా ఉపయోగించి పాటల రూపంలో ప్రజలను మరింత చైతన్యపరుస్తున్నారు. వివిధ పార్టీల అభ్యర్థులు నియోజకవర్గ కేంద్రాల్లో ప్రచార సభలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. నేటికి ప్రచార సభలు కొనసాగుతున్నాయి. ఆయా సభల్లో కవులు, కళాకారులు ఆలపిస్తున్న పాటలు సభకు వచ్చిన వారిని ఉత్తేజపరుస్తున్నాయి. సభలకు అతిథులు వచ్చి ఉపన్యాసం ప్రారంభించేంత వరకు కవులు, కళాకారులతో పాటలు పాడిస్తూ ప్రజలను ఉర్రూతలు ఊగిస్తున్నారు. ఎన్నికల ప్రచార అస్త్రాల్లో ఈసారి వివిధ ఆయా పార్టీల అభ్యర్థులు పాటలకు పెద్దపీట వేశారు. తెలంగాణ రాష్టం తెచ్చింది తామేనని, ఒక పార్టీ కళాకారులు ఆలపించగా ఎందరో తెలంగాణ వాదుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్టం సాధించుకునా ్నమని అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని మరోపార్టీ ప్రచారాలతో దూసుకపోతునా ్నయి. ఒకసారి రాజ్యాధికారాన్ని తమకు అప్పగిస్తే పరిపాలన అంటే ఎమిటో చేసి చూపిస్తామని మరోపార్టీ ప్రచారం కొనసాగిస్తుంది. ఆటపాట ఎన్నికల ప్రచారంలో ఆగ్రభాగంలో నిలిచాయి. తెలంగాణ రాష్టం ఏర ్పడిన తరువాత మూడోసారి జరిగే శాసనసభ ఎన్నికలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఆయా పార్టీల అభ్యర్థులు, అదిష్టానాలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారాలు పాటల రూపంలో, సభలు, సమావేశాల ద్వారా ముమ్మరం చేశారు. ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని, భరోసాను నింపేందుకు కళాకారుల పాటలు తోడ్పడుతున్నాయి అనడంలో సందేహం లేదు. ప్రజలను చైతన్యపర్చాలంటే ఎన్నికల ప్రచారంలో కళాకారుల పాటలకు మించింది మరోకటి లేదంటున్నారు. ఈ క్రమంలోనే ఆయా పార్ట్టీల అభ్యర్థులు గళ బలంతో ఎన్నికల్లో దూసుకపోతున్నారు.

# జాతీయ లెజెండరీ పురస్కారం



నార్కట్‌పల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త : అర్చక పురోహిత రంగంలో ఉత్తమ సేవలందించి ప్రజల్లో ఆధ్యాత్మిక భావనలు పెంపొందించడంలో ప్రతిభను కనబరిచిన పురోహితులకు జాతీయ విశ్వకర్మ సేవా ట్రస్ట్‌వారు అందించే జాతీయ లెజెండరీ పు ర స్కా రా ల లో మండలంలోని మాండ్ర గ్రామం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి నరసింహా చార్యులుకు అర్చక పురోహిత జాతీయ లెజెండరీ స్వర్ణనంది పురస్కారాన్ని అందజేశారు. హైద్రాబాదులోని త్యాగరాజ గాన సభలో జరిగిని తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ , తమిళనాడు, కర్ణాటక మరియు మధ్యప్రదేశ్ రాష్ట్రాలనుండి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అందించే జాతీయ లెజెండరీ పురస్కారాల కార్యక్రమంలో భాగంగా సినీనటుడు సంపూర్ణేష్ బాబు, సిద్ధాంతి చిత్రాల గురుమూర్తిలు నరసింహ్మాచార్యులుకు స్వర్ణకిరీటం తొడిగి స్వర్ణనందిని అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా సిద్ధాంతి చిత్రాల గురుమూర్తి మాట్లాడుతూ ఒకే సంవత్సరంలో రెండు జాతీయ పురస్కారాలను స్వర్ణనందులను అందుకోవడం ఆశ్చర్యకరమని కొనియాడారు. వాస్తు జ్యోతిష్యంలో, అర్చక పురోహితంలలో ఉత్తమ అర్చక పురోహిత రత్న బిరుదు ఒకే సంవత్సరంలో రావడం రికార్డు స్థాయిలో సాధించారని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో గౌరీశంకర్ బాలబ్రహ్మాచారి, నాఆర్జున నవీన్ శర్మ, సిద్ధాంతిరందం మదన చారి, గట్టోజు రాము, హరిచారి, రవి తేజ, అర్చక పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు

మొదటి పేజ తరువాయి


డిసెంబర్ మొదటి వారంలో రెండు పూటల ప్రత్యేక తరగతులు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సాయంత్ర పాఠశాలల సమయం అవగానే మరోగంట ప్రత్యేక తరగతులు నిర్వహించేలా చర్యలు చేపట్టారు. ఆయా సబ్జెక్టులలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు ఎప్పటికప్పుడూ పాఠాలను బోధించి పరీక్షలను నిర్వహించి వార్షిక పరీక్షలకు సిద్ధం చేసేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. జిల్లాలో 354 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. 12వేల మంది 10వ తరగతి విద్యార్థులు ఉన్నారు. వీరందరికి ఉదయం వేళల్లో ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయి. గత విద్యా సంవత్సరంలో 10వ తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో సూర్యాపేట జిల్లా రాష్టంలో 15వ స్థానంలో నిలిచింది. ఈ ఏడాది మరింత మెరుగైన ఫలితాలు సాధించి ముందు వరుసలో నిలిచేందుకు అధికారులు, ఉపాధ్యాయులు ప్రతే ్యక దృష్టి సారించారు. సిలబస్‌ను కూడా సకాలంలో పూర్తి గావించి ప్రత్యేక తరగతులపై మరింత దృష్టి సారించి వార్షిక పరీక్షల్లో ఎక్కువ మంది విద్యార్థులు 10జిపిఏ సాధించేలా కృషి చేస్తున్నారు. రాష్టంలో శాసనసభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో బోధనపై కొంతమేరకు ఎన్నికల ప్రభావం చూపుతుంది. ఉపాధ్యాయులకు ఎన్నికల డ్యూటీలను కెటాయించడంతో శిక్షణకు హాజరవుతున్నారు. దీంతో విద్యా బోధన కొంత మేరకు వెనకబడుతుంది. ఈ క్రమంలో అనుకున ్న సమయంలో సిలబస్ పూర్తి చేసే పరిస్థితి కనిపించడం లేదు. ఎన్నికల దృష్ట్యా 10వ తరగతి వార్షిక పరీక్షలు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జరుగుతాయా అనే సందేహం ఉపాధ్యాయులు, విద్యార్థుల నుండి వ్యక్తమవుతుంది. ఏది ఏమైనప్పటికి సకాలంలో సిలబస్‌ను పూర్తిగావించి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేసే పనిలో ఉపాధ్యాయులు నిమగ్నమైయ్యారు.

# పనిచేసే సంస్థ పట్ల కృతజ్ఞతా భావంతో ఉండాలి - తుమ్మ




నార్కట్‌పల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ తాము పనిచేసే సంస్థ పట్ల కృతజ్ఞతా భావంతో పాటు ఇతరులకు సహాయకారిగా ఉండాలపి మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు అన్నారు. ఇటీవలి పదవి విరమణ పొందిన ఎంజియు రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణరావుకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి గత 17 ఏళ్ళ తమ పరిచయం మరియు వివిధ శాఖల్లో సమన్వయంతో సాధించిన విజయాలను పంచుకున్నారు. గత ఏడాది జనవరిలో రిజిస్ట్రార్‌గా విధుల్లో చేరినప్పుటి నుండి విశ్వవిద్యాలయం అభివృద్ధికి అనుభవం దక్షత, నిబద్ధత క్రమశిక్షణతో పాటు తనతో ఉన ్న సమన్వయం ఒక చెరగని ముద్ర అని పలువురు కొనియాడారు. బాధ్యతలు చేపట్టినప్పటినుండి అతి ముఖ్యమైన న్యాక్ పర్యటన మరియు మూడవ స్నాతకోత్సవం, విశ్వవిద్యాలయ అంతర్గత రోడ్లు, ఇతర నిర్మాణాలు పూర్తి చేయడంలో ఆయన కృషిని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ తమ క్రింది స్థాయి వారి ఉన్నతికి సహాయపడాలని, చక్కని సమన్వయంతో స్నేహభావంతో విశ్వవిద్యాలయ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ సందర భ్ంగా తుమ్మ కృష్ణారావు మాట్లాడుతూ దుర్భరమైన పేదరికం నుండి యావత్ తెలంగాణకే తలమానికమైన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆచార్యుడిగా ఎదగడానికి ఉపకరించిన సాధనం విద్య, క్రమశిక్షణ అని తన అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, పాలకమండలి సభ్యులు డా॥రవి, డా॥అంజిరెడ్డి, డా॥శ్రీదేవి, ప్రిన్సిపాల్స్ డా॥అన్నపూర్ణ, డా॥రేఖ, అరుణప్రియ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి, సిఈఓ డా॥రమేశ్, డా॥దోమల రమేశ్, డా॥వై.ప్రశాంతి, డా॥వెంకటరమణారెడ్డి, డా॥రామచందర్ గౌడ్ ఇతర అధ్యాపకులు , బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచారామాల పుణ్యక్షేత్ర దర్శనం



నార్కట్‌పల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త

కార్తీక మాసం సందర్భంగా నార్కట్‌పల్లి మండల మరియు పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు పంచారామాల పుణ్యక్షేత్ర దర్శనాలకు ఆర్‌టిసి ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపనున్నదని నార్కట్‌పల్లి డిపో మేనేజర్ ఎమ్.వెంకటమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ నెల 26న రాత్రి 8 గంటలకు నార్కట్‌పల్లి బస్టాండ్ నుండి బస్సు బయలుదేరి సోమవారం పుణ్యక్షేత్రాల దర్శనం చేయించి చేయించి మంళవారం ఉదయం తిరిగి నార్కట్‌పల్లి బస్ స్టేషన్‌లో దించుతారని, పెద్దలకు రూ.1800/- పిల్లలకు రూ.1000/-లు చార్జీలుగా నిర్ణయించారు. మరిన్ని వివరాలకు 9959226309 పై సంప్రదించాలని ఆమె కోరారు.

# బిఆర్ఎస్ పార్టీకి ఓటు అడిగే హక్కు లేదు

**- ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలి**

**- రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు ప్రజలను ఓటు అడిగే కనీస నైతిక హక్కు లేదని రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అనేక సందర్భాలలో రామగుండం నియోజక వర్గంలో, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వందల కోట్ల రూపా యలు వెచ్చించి అభివృద్ధి చేసానని ప్రకటిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం నాడు గోదావరి ఖనిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్‌పై అనేక అవినీతి ఆరోపణలు చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మున్సిపాలిటీలో ఏ చిన్న అభివృద్ధి కార్యక్రమం చేసిన అందులో విపరీతంగా అవినీతి జరిగిందని, తాను అన్ని రకాలుగా నిరూపించడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. 5 సంవత్సరాల కాలంలో ఆయన అభివృద్ధి పనులు ఏయే డివిజన్లలో ఎంత డబ్బు వెచ్చించి ఏమి అభివృద్ధి పనులు చేశారో బహిరంగంగా చూపించాలని మక్కాన్‌సింగ్ సవాల్ విసిరారు. రామగుండం ఎమ్మెల్యే అవినీతికి పాల్పడ్డారని, బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర మంత్రి కెటిఆర్ రెండు పర్యాయాలు బహిరంగ వేదికపై ప్రత్యక్షంగా, పరోక్షంగా అంగీకరించారని ఆయన తెలిపారు. కోరుకంటి చందర్ సరైన పద్ధతిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే మంత్రి కెటిఆర్ ఎందుకు రామగుండంను దత్తత తీసుకుంటానని అంటారని ఆయన ప్రశ్నించారు. రామగుండం నడి ఒడ్డున పెద్ద ఓపెన్ కాస్ట్ గని ప్రారంభిస్తారని ఆయన మరోసారి ప్రశ్నించారు. రామగుండం నియోజక వర్గ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఏ పథకం కూడా అర్హులకు అందించలేదని ఆయన తెలిపారు. ప్రతి పథకం కమీషన్ల ద్వారా పంపిణీ జరిగిందని, ఇదంతా ఇక్కడ బహిరంగంగానే జరిగిందని అన్నారు. ఒక ఎమ్మెల్యేగా అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మాటలు మరిచిపోయి ఇష్టమైన విధంగా మాట్లాడటం వింతగా ఉందని అన్నారు. ఈ విషయంలో కోరుకంటి చందర్‌కు అనేక సందర్భాలలో కూడా అభివృద్ధి కార్యక్రమాల మీద విచారణ జరిపించాలని డిమాండ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా గడిచిన అయిదు సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధిపై ఎన్ని వందల కోట్ల రూపాయలతో ఏమి అభివృద్ధి చేశారో చూపించి తన నిజాయితీని ప్రదర్శించుకోవాలని మక్కాన్‌సింగ్ కోరారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్యాల మహేష్, దీటి బాలరాజు, చింతల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మిత్ర పక్షాల నాయకులు, ఎఐటియుసి నాయకులు కె.స్వామి, రంగు శ్రీనివాస్ తదితరులున్నారు.

## రామగుండంలో రెండవ సారి ఎమ్మెల్యేగా విజయం సాధించాలని పాదయాత్ర

గోదావరిఖని, ప్రభాతవార్త.




కెసిఆర్ హ్యాట్రిక్ సిఎం కావాలని, రామగుండం నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ భారీ మెజారిటీతో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ ఆదివారం గోదావరిఖని చౌరస్తా నుంచి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కల్వల సాగర్, రాచర్ల నవీన్ కుమార్, ప్రేమ్ కుమార్, మెగుసాల సందీప్ రెడ్డిలు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని రామగుండం బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌ఛార్జి నారదాసు లక్ష్మణ్ రావు జెండా ఊపి ప్రారంభించారు. అదేవిధంగా ఎమ్మెల్యేగా చందర్ విజయం సాధించాలని ఎన్టీపీసీ చిలుకలయ్య గుడి దగ్గర నుంచి రాముని గుండాల వరకు ఎన్టీపీసీ బిఆర్ఎస్ నాయకులు పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మూల విజయారెడ్డి, గోపు అయిలయ్య యాదవ్, నడిపల్లి మురళీధర్ రావు, పర్లపల్లి రవి, బెందే నాగభూషణ్ గౌడ్, మైస రాజేష్, దొమ్మేటి వాసు తదితరులున్నారు.

## ఉచిత బిపి, షుగర్ నిర్ధారణ పరీక్షలు

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.




లయన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట ఆధ్వర్యంలో రాజన్నపేట గ్రామంలో 53 మంది స్థానికులకు ఉచితంగా బిపి, షుగర్ నిర్ధారణ పరీక్షలను ఆదివారం నిర్వహించారు. బిపి, షుగర్ వ్యాధుల పట్ల ఈ సందర్భంగా వారికి అవగాహన కల్పించారు. నిర్ధారణ పరీక్షలలో పాజిటివ్ వచ్చిన నలుగురిని ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ అయ్యావుల రామచంద్రం, డిస్ట్రిక్ట్ క్యాబినేట్ మెంబర్ ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, రాజన్నపేట సర్పంచ్ ముక్క శంకర్, లయన్స్ క్లబ్ బాధ్యులు నాగరాజు, బాలయ్య తదితరులున్నారు.

## ఝాన్సీ లక్ష్మీభాయి జయంతి వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో స్థానిక మదర్ థెరిస్సా కళాశాలలో ఝాన్సీ లక్ష్మీభాయ్ జయంతిని పురస్కరించుకొని స్త్రీ శక్తి దివాస్‌ను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఝాన్సీ లక్ష్మీభాయ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ప్రతి విద్యార్థి ఝాన్సీ లక్ష్మి భాయ్‌ను స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుతం జరుగుతున్నటువంటి మహిళలపై అత్యాచారాలను, మహిళల ధైర్యంగా ఎదుర్కొని దేశ భవిష్యత్‌ను రూపుదిద్దిండచడంలో మహిళల పాత్ర ఎక్కువగా ఉంటుందని వారు పిలుపునిచ్చారు. ప్రస్తుత భారత దేశంలో మహిళలకు 30శాతం రిజర్వేషన్ కల్పించడం ఎంతో గర్వకారణమని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని, సమాజాన్ని చైతన్య పరుస్తూ దేశ అభివృద్ధికి మరింత ముందుకు తీసుకుపోవాలని వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సాయితేజ, శ్రీధర్, రమ్య, నవ్య, మౌనిక తదితరులున్నారు.

## సోషల్ మీడియా పేరుతో తప్పుడు అభియోగాలు చేస్తే ఖబర్దార్

**- తప్పుడు ధృవీకరణలు ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు**

**- ఎమ్మెల్యే చందర్‌పై నిప్పులు చెలరేగిన మహాంకాళి స్వామి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సోషల్ మీడియాలో మీరే ఇష్టమైన పద్ధతిలో మాపై అనేక అభియోగాలు చేస్తూ మమ్మల్ని, మా నాయకులను కించపరిచే విధంగా వ్యవహరిస్తూ మాపైనే తిరిగి ఆరోపణలు, అభియోగాలా అన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహాంకాళి స్వామి మండిపడ్డారు. ఆదివారం నాడు ఆయన ఐఎన్‌టియుసి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కిందటి రోజు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కాంగ్రెస్ పార్టీ రామగుండం అభ్యర్థి, పార్టీ సీనియర్ నాయకులు వైఎస్.రాజశేఖర్ రెడ్డి లాంటి మహానాయకుల క్యాబినేట్‌లో క్యాబినేట్ హోదాలో బాధ్యతలు నిర్వహించిన రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ లాంటి వ్యక్తులను కించపరిచే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం బాధాకరమైన విషమని ఆయన అన్నారు. అదే మీరు ఒమ అంతర్జాతీయ స్థాయి మాఫియా నాయకులతో పోల్చి ఫొటోలు మార్ఫింగ్ చేయడం ఒకసారి మీ విజ్ఞతతో ఆలోచించాలని ఆయన అన్నారు. బావోద్వేగాలు రెచ్చగొటే ఏ విధమైన చర్యలకు ఎవ్వరూ పాల్పడినది ప్రజాస్వామ్యాన్ని అవమాన పరచడమే అని ఆయన భావిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నామినేషన్ సందర్భంగా 2018, 2023వ ఇచ్చిన ధృవీకరణ (అఫిడవిట్) లాంటి కూడా మోసం చేశారని ఆయన చందర్నుఉ తప్పు బట్టారు. 2018వ సంవత్సరంలో మీ ఆదాయం 1.09 కోట్ల ఆదాయం చూపించారని, 2023లో కేవలం 5లక్షల వార్షిక ఆదాయం చూపించారని మహాంకాళి స్వామి అభ్యంతరం వ్యక్తం చేశారు. గత అయిదు సంవత్సరాల క్రితం మీరు చూపించిన శ్రీజా అసోసియేట్స్ ఏమయిందని ఆయన ప్రశ్నించారు. అలాగే రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ మీకు బహుమానంగా ఇచ్చారన్న ఇల్లు మీరు మీ ధృవీకరణలో చూపించలేదని, మరి మీకు బహుమతిగా ఇచ్చిన కెటిఆర్ కూడా ఆయన (అఫిడవిట్) ధ్రువీకరణలో చూపలేదని మహాంకాళి స్వామి ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను ప్రశ్నించారు. ఇదంతా ఏమిటి ఎవరూ ఎవరిని మోసం చేస్తున్నారని ఆయన వాపోయారు. ఇంకా ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాల్వ లింగస్వామి, దీటి బాలరాజు, తిప్పారపు శ్రీనివాస్, మాదరబోయిన రవి కుమార్, ఉల్లంగుల రమేష్, గట్ల రమేష్, శంకర్ తదితరులున్నారు.

## విద్యార్థులు సంక్షేమ వసతి గృహాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- వార్డెన్ రవీంద్ర స్వామి**




చందుర్తి, ప్రభాతవార్త.

విద్యార్థులు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యార్థులను స ద్వినియోగం చేసు కోవాలని, పేద వి ద్యార్థుల సంక్షే మం కోసం ప్రత్యే క కృషి చేస్తున్నామని చందుర్తి ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహాధికారి రవీం ద్ర స్వామి అన్నా రు. చం దుర్తి మండల కేంద్రం లోని సంక్షేమ వసతి గృహంలో 71 మంది విద్యా ర్థులకు చలి తీవ్రత దృష్ట్యా ఆదివారం బ్లాంకెట్‌లు, స్టడీమెటిరియల్, స్కూ ల్ బ్యాగ్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహంలో చదువుకునే విద్యార్థుల అభ్యున్నతి కోసం అన్ని రకాల సౌకార్యలు కల్పించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు ప్రతి రోజూ అల్పాహారం, ఆదివారం చికెన్ బిర్యానీ అందించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు సంక్షేమ వసతి గృహాన్ని సద్వినియోగం చేసుకొని మంచి అవకాశాలను పొందాలని అన్నారు.

# సంయమనం కోల్పోయి మాట్లాడుతున్న మంత్రి, ఎమ్మెల్యే

ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్

అధికార పార్టీకి సంబంధించిన మంత్రి, ఎమ్మెల్యేలు తాము ఏదైనా మాట్లాడవచ్చుని ఆ హక్కు మాకే ఉందన్న రీతిలో వ్యవహరిస్తున్న తీరుపట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్న దోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ దంతాలపల్లి మండలంలో గున్నెపల్లిలో మాట్లాడుతూ సిగ్గు,శరం ఉంటే నాకే ఓటు వేయాలని ఓటర్లను ఉద్దేశించి మాట్లాడిన తీరు సభ్య సమాజం అసహించుకునే రీతిలో ఉన్నప్పటికీ అధికార పార్టీ అనే అహంకారంతో ప్రజలను హీనంగా చూస్తూ మాట్లాడారు. ఆ విషయం మరువకముందే మహబూబాబాద్ నియోజకవర్గంలోని దంతాలపల్లి మండలం బొడ్లాడ గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి సత్యవతి మాట్లాడుతూ ప్రజలను ఓటు దుగడమనేది ఇబ్బందికరమైన విషయమేమి కాదు ఏ పార్టీ అయిన తాము చేసినా, చేయబోయే విషయాలపై చెప్పి ఓట్లు అడుగవచ్చు. కాని అసభ్యకరంగా ప్రజలందరిని కించపరిచే విధంగా మాట్లాడిన విధానం సభ్య సమాజం తలదించుకునేలా ఉంది. ఒక తల్లికి ఒక తండ్రికి పుట్టిన వారైతే ప్రతి సారి తమ ఆలోచనలు మార్చుకోరని కొంతమంది అలా ఉంటే ఏం అనాలో తెలియదని అన్నారు. అనడంతో అసలు సత్యవతి టిడిపి నుండి బిఆర్ఎస్‌లోకి వచ్చిందని రెడ్యానాయక్ కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌కు వచ్చారని, శంకర్‌నాయక్ పిఆర్‌పి నుండి బిఆర్ఎస్‌లోకి వచ్చారని అలాగే ఎర్రబెల్లి దయాకర్‌రావు టిడిపి నుండి బిఆర్ఎస్‌లోకి వచ్చారని ఇలా అందరూ కూడా తమ ఆలోచనలు మార్చుకొని వివిధ పార్టీలకు వచ్చిన వారే అని ప్రజలు గుర్తుచేస్తున్నారు. ప్రజలకు ఒకటి.. పార్టీలు మారే వారికి మరోకటా..అనే ప్రశ్నలు కూడా వేస్తున్నారు. స్థానికులకే ఓటు వేయాలని చెప్పే మాటలు కూడా ప్రజలను మరోరకంగా ఆలోచింపజేస్తున్నాయి. రాష్ట్రంలో ఉన్నటువంటి కేసిఆర్ గాని, హరీష్‌రావుగాని, కేటిఆర్ గాని వారు పోటీచేసే ప్రాంతాలు వారి జన్మభూమినా మరో చోటు నుండి పోటిచేస్తున్నారు అనే ప్రశ్నలు కూడా వస్తున్నాయి. అధికారం ఉంది కదా అని అధికార పార్టీకి చెందిన వారు తమ ఇష్టానుసారంగా మాట్లాడడం చూస్తుంటే అసహనానికి గురయ్యామనే అభిప్రాయం కూడా





(ప్రజలనుండి)

వ్యక్తమవుతుంది. ఇప్పటికే ప్రజలకు డబ్బులు ఇస్తున్న సందర్భంలో పట్టుబడడంతో ఎన్నికల అధికారులు కేసు నమోదు చేయడం విదితమే. ఇప్పటికైనా ప్రజలతో మాట్లాడేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉంది. ఇలానే మాట్లాడితే ప్రజాస్వామ్యానికే మంచిది కాదు. ముందు నీతులు చెప్పే నేతలు ఆచరించి ప్రజలకు చెబితే మంచిది. బాధ్యతగల పదవిలో ఉన్నవారు ఇలాంటి మాటలు మాట్లాడడం సరైంది కాదనే అభిప్రాయాన్ని ప్రజలు వ్యక్తపరుస్తున్నారు. మొత్తానికి మొన్న రెడ్యా మాట్లాడిన మాటలు, ఇప్పుడు సత్యవతి మాట్లాడిన మాటలు దుమారం లేపుతున్నాయి

## మాజీప్రధాని ఇందిరాగాంధీజయంతివేడుకలు

గార్ల, నవంబర్19 ప్రభాతవార్త:



భారత మాజీప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి జయంతి వేడుకలు మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మండలంలో ఘనంగా నిర్వహించారు. ఉక్కుమహిళ భారతరత్న ఇందిరాగాంధి జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ కమిటి ఆధ్వర్యంలో ఆమె చిత్రపటాన్ని ఏర్పాటు చేసి వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, శ్రీశక్తి జాతీయ అవార్డు గ్రహీత శంషాద్‌బేగం, మాజీఎంపిపి, ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి,లు కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు దేశప్రధానిగా ఆమెహయాంలో గరీబి హటావ్ అనేనినాదంతో బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపి హృదయాల్లో నిలిచారన్నారు. దేశంలో అనేక పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉద్యోగా అవకాశాలు కల్పించి యువతకు మార్గదర్శిగా నిలిచారన్నారు. అంతేకాక బ్యాంకులను జాతీయకరణం చేసి ప్రజలకు చేరువగా చేశారని, అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుచేసి వారి అభ్యున్నతికి దోహదపడి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఘనత ఆమేకే దక్కుతుందని కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు దీకొండరాము, నానిగౌడ్, సోషల్‌మీడియా కన్వినర్ గుడిపట్ల నవీన్, నెహ్రునాయక్, పోలంపల్లి భిక్షపతిగౌడ్, రాహుల్‌నాయక్, భావ్‌సింగ్, రాగం ఉపేందర్, రజాలి, తదితరులున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉషాదయాకర్



రాయపర్తి, నవంబర్ 19, ప్రభాతవార్త

మండలంలని దరియాతండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తేజావత్ శంకర్ నాయక్- తారమ్మల కూతురు సరిత- బాలాజీనాయక్ వివాహ వేడుకల్లో ఆదివారం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి సంతోష్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ పల్టీకొట్టి యువకుడు మృతి





ఖానాపురం, నవంబర్ 19, ప్రభాతవార్త

మట్టితో వెళుతున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు కాల్వలోకి పడిపోవడంతో డ్రైవర్ మృతిచెందిన సంఘటన మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం చింత రంజిత్(26) డ్రైవర్‌గా వృత్తి కొనసాగించేవాడని శనివారం రాత్రి పని ఉందని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లాడని సంగెం కాల్వ కట్ట సమీపంలో ఫారెస్టు భూముల్లో మట్టిని అక్రమంగా తరళిస్తుండటంతో వాహనాన్ని వేగంగా నడుపుకొని వచ్చి కాల్వ కట్టపైనే ట్రాక్టర్ అదుపు తప్పడంతో పక్కనే ఉన్న కాల్వలోకి ట్రాక్టర్ పల్టీకొట్టింది. ట్రాక్టర్ క్రింద పడి తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మాధవ్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్19, ప్రభాతవార్త



గత పదేండ్లుగా బిఆర్ఎస్ పాలనలో తీవ్ర ఇబ్బందులకు గురైన ప్రజలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆధరించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు పుణ్యపుర్తి ఐలయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని వి.ఎస్ లక్ష్మీపురం గ్రామంలో పర్యటించి కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటిలను విస్తృతంగా ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. తిరిగి ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు మీసాల వెంకన్న, మారేనేని వెంకన్న, బుచ్చయ్య, పచ్చిపాల లింగన్న, ఎదునూరి పాపయ్య, నరేష్, సురేష్, సత్యనారాయణ, లింగయ్య, యాకాంతం, గోవర్ధన్, యాదగిరి, రవి, నరేష్, నివాస్, ఐలమ్మ, మహేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

-తాడిచర్లలో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

మల్హర్‌రావు, నవంబర్ 19, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలపై అవగాహన కల్పిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో ఆరు గ్యారంటీలను అమల్లోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. అన్ని వర్గాలకు లబ్ధి చేకూరే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. పదేళ్ల పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వ హంలో నిత్యావసర సరుకుల ధరలు, ఎరువుల ధరలు పెంచి సామాన్య ప్రజలకు తీరని అన్యాయం చేశాన్నారు. ఎలాంటి ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగ యువతను మోసం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య, జడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గద్దం క్రాంతి, గ్రామశాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య, ఉపసర్పంచ్ ఇందారపు చంద్రయ్య, ప్యాక్స్ డైరెక్టర్ ఇప్ప మొండి, ఎంపిటీసీ ఏనుగు నాగరాణి-లక్ష్మణ్, మాజీ జడ్పీటీసీ కొండ రాజమ్మ, నాయకులు బొబ్బిలి రాజు, జంగిడి శ్రీనివాస్, డాక్టర్ సమ్మయ్య, ఉపసర్పంచ్ మమత, ఇందారపు ప్రభాకర్, ఇందారపు శివ, ప్రసాద్, యూత్ నాయకులు మేనం శ్రీనివాస్, సవేందర్, వేల్పుల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

నర్సంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త



భారతదేశ తొలి మహిళ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా నాయకురాలు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చిలువేరు రజినీ భారతి, ఆడెపు రమాదేవి, ఎస్‌కె కాజా బి, తక్కెల్లపల్లి ఉమా దేవి, భజనపెల్లి శారద, సుంకరనేని జానకి, కోమటి సరోజన, దేశిని లక్ష్మి పాల్గొన్నారు.

# రమేష్‌నాయక్‌పై కాంగ్రెస్ బహిష్కరణాస్త్రం



ఫోటో: 01జిడిఆర్1
రైటప్: రమేష్‌నాయక్

గూడూరు, నవంబర్ 19, ప్రభాతవార్త

మానుకోట అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్‌పార్టీ రెబల్ అభ్యర్థిగా పోటీలో ఉన్న ఆ పార్టీ గూడూరు మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్‌పై పార్టీ క్రమశిక్షణా చర్యల్లో భాగంగా బహిష్కరణాస్త్రం ప్రయోగించింది. ఈమేరకు ఆదివారం టిపిసిసి డిసిప్లినరీ యాక్షన్ కమిటీ చైర్మన్ జి చిన్నారెడ్డి బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేసారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి కూడా రెబల్‌గా ఉన్న అభ్యర్థితో పాటు రమేష్‌నాయక్‌ను కూడా పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఈసారి కూడా పార్టీ తనకు టికెట్ కేటాయించలేదని ఆరోపిస్తూ రమేష్‌నాయక్ రెబల్‌గా నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే స్థానిక ఆ పార్టీ వర్గీయులు బుజ్జగించే ప్రయత్నం చేసినప్పటికీ రమేష్ నాయక్ తన నామి నేషన్‌ను ఉప సంహ రించుకోకుండా ఇండ పెండెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. తనకు కేటాయి ంచిన గుర్తుతో రెండు రోజులుగా ప్రచారం కూడా నిర్వహిస్తున్నాడు. కాగా పార్టీ నిర్ణయానికి వ్యతి రేకంగా వ్యవహిరిం చాడన్న కారణం చూ పుతూ టిపిసిసి డిసిప్లినరీ కమిటీ రమేష్‌నాయక్‌ను పార్టీ నుండి ఆరేళ్ల బహిష్కరిస్తు నిర్ణయం తీసుకుంది. కాగా తనను కాంగ్రెస్‌పార్టీ నుండి బహిష్కరించిన అంశంపై రమేష్‌నాయక్ తీవ్రంగా స్పందించారు. ఈమేరకు ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ 70 సంవత్సరాల రాజకీయ చరిత్రలో మొదటి నుండి కాంగ్రెస్‌పార్టీలో పని చేస్తున్న కుటుంబం నుండి వచ్చిన తాను కూడా తన రాజకీయ జీవితం ప్రారంభించిననాటి నుండి పార్టీలో కొనసాగుతున్నానని, తనను పార్టీ నుండి బహిష్కరించే హక్కు ఎవరికి లేదని అన్నారు. ఇప్పటివరకు మూడో ప్రయత్నంలో కూడా తనకు పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదని మనస్తాపం చెంది నామినేషన్ వేసానని, ఆ తర్వాత తనను జిల్లా, రాష్ట్ర నాయకులు ఎవరు కూడా నామినేషన్ ఉపసంహరణ గురించి అడగలేదని, అందుకే తాను బరిలో నుండి తప్పుకోకుండా పోటీలో నిలిచానన్నారు. ఎన్నికల తర్వాత ఈ విషయంలో ఎఐసిసిని ఆశ్రయించనున్నట్లు తెలిపారు. ఇదే ప్రస్తుత మానుకోట కాంగ్రెస్ అభ్యర్థి గతంలో గ్రూపు రాజకీయాలు ప్రోత్సహించిన వ్యవహారంపై పలుమార్లు తాను పిసిసికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పుడు తననెలా పార్టీ నుండి బహిష్కరిస్తారని రమేష్‌నాయక్ ప్రశ్నించారు.

# కాంగ్రెస్ జిల్లా ప్రచారకమిటీ చైర్మన్‌గా వేం



గూడూరు, నవంబర్ 19, ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ జిల్లా చైర్మన్‌గా మండలంలోని తీగలవేణి ఎంపిటిసి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపిటిసిల ఫోరం కన్వీనర్ వేం వాసుదేవరెడ్డి నియామకమయ్యారు. ఈమేరకు ఆదివారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయనకు ఈ నియామక ఉత్తర్వులు అందజేసారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా కాంగ్రెస్‌పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి తనకు ఈ భాధ్యత అప్పగించారన్నారు. జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేస్తానని తెలిపిన ఆయన తనను ప్రచార కమిటీ చైర్మన్‌గా నియమించిన పార్టీ పెద్దలకు వాసుదేవరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు శాపంగా ధరణి పోర్టల్



కేసముద్రం రూరల్, నవంబర్19, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ధరణి పోర్టల్ రైతులకు శాపంగా పరిణమించిందని, కాంగ్రెస్ అధికారం లోకి రాగానే రైతుల కష్టాలన్నీ తీరనున్నాయని కాంగ్రెస్‌పార్టీ మానుకోట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని పెనుగొండ, కట్టుగూడెం, నర్సులగూడెం గ్రామాలలో ఆయన పర్యటించి తన ప్రచారం నిర్వహించారు. తెలంగాణా ఇచ్చిన సోనియమ్మకు మహిళా లోకం సంపూర్ణ మద్ధతు తెలుపుతు ప్రచారంలో భాగంగా ఏ గ్రామానికి వెళ్లిన స్వచ్ఛందంగా మహిళలు, కార్యకర్తలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొంటున్నారు. ప్రచారం సందర్భంగా పార్టీ నాయకులు మురళీనాయక్‌కు నాగలిని బహుకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటిలను అమలు చేస్తామన్నారు. గత పది సంవత్సరాల నుండి నియోజకవర్గ ప్రజలు ఎన్నో కష్టాలకు, నష్టాలను ఓర్చుకొని జీవిస్తున్నారని ఇంకొక పది రోజులు ఓపిక పట్టాలని ఆ తర్వాత మన ప్రభుత్వంలో సువర్ణయుగం రాబోతుందని ఆయన భరోసా కల్పించారు. ప్రతి కుటుంబానికి వెన్నుదన్నుగా ఉంటానని అన్నారు. పెద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అన్నారు. ధరణి పోర్టల్ రైతుల పాలిట శాపంగా మారిందని దాని ద్వారా అనేక మంది రైతులు తమ భూములను కోల్పోయారని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే భూమాత పోర్టల్‌ను ప్రవేశపెట్టి రైతులందరికి న్యాయం చేస్తామన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరతోపాటు రూ.500బోనస్ కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్, మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, టిపిసిసి మాజీ సభ్యుడు దస్రు, మాజీ జెడ్పిటిసి బండారు వెంకన్న, నాయకులు, క్యాకర్తలు పాల్గొన్నారు.

# బిజేపి అధికారంలోకి వస్తే విద్య, వైద్యం ఉచితం

-బిజేపి అభ్యర్థి డాక్టర్ కీర్తిరెడ్డి

-భారీగా తరలి వచ్చిన మహిళా ఓటర్లు



చిట్యాల, నవంబర్ 19, ప్రభాతవార్త

డబుల్ ఇంజన్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, బిజేపి ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి రాగానే విద్య, వైద్యాన్ని ఉచితంగా అందిస్తామని బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని ముచినిపర్తి, చల్లగరిగా, జూకల్, తిరుమలాపురం గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం మహిళ రిజర్వేషన్‌లు తీసుకు వచ్చిందని, దీంతో మహిళాలోకానికి ఉద్యోగాలు, రాజకీయంగా రిజర్వేషన్‌లు అందుతాయని చెప్పారు. అదేకాకుండా 30ఏళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీల వర్గీకరణను అమలు చేయకుండా జాప్యం చేసిందని ఆరోపించారు. ప్రధాని నరేంద్రమోడీ వర్గీకరణ కోసం కమిటీ వేసి త్వరలో పార్లమెంటులో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు గుర్తు చేశారు. సీఎం కేసిఆర్ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని దుయ్య బట్టారు. తెలంగాణ రాష్ట్రాని ప్రధాని నరేంద్ర మోడీ అనేక పథకాల రూపంలో నిధులు కేటాయిస్తే, సీఎం కేసిఆర్ పేర్లు మార్చి అమలు చేస్తున్నట్లు చెప్పారు. మహత్మాంగాధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా స్వచ్ఛ భారత్, గ్రామ పంచాయతీ బిల్డింగ్‌లు, డంపిగ్ యార్డులు, స్మశాన వాటికల కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. నిరుపేదలకు ప్రతి నెల 5కిలోల చొప్పున రేషన్ బియ్యా న్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నాట్లు తెలిపారు. కాంగ్రెస్ 65ఏళ్ల కాలంలో దోచుకోవడం తప్ప అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని విమవర్శించారు. తెలం గాణలో బిజేపి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టడం ఖాయమని స్పష్టం చేశారు. మహిళా అభ్యర్థిగా తనను ఆశీర్వదించి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో క్రమశిక్షణ రాష్ట్ర కమిటీ సభ్యుడు నాగపురి రాజమౌళి గౌడ్, మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, నాయకులు రఘు, మైదం శ్రీకాంత్, రాయిని శ్రీనివాస్, శశి కుమార్, చెక్క నరసయ్య, మోర్తాల రాజేందర్, అనిల్, గజనాల రవీందర్, సదానందం, శ్రీహరి, సురేష్, నాయకులు, కార్యకర్తలు, మహిళా ఓటర్లు భారీగా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి

గూడూరు, నవంబర్ 19, ప్రభాతవార్త

స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని కాంగ్రెస్‌పార్టీ



ఆధ్వర్యంలో ఆదివారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా గరిబీ హఠావో నినాదంతో ఇందిరాగాంధీ ప్రజలతో మమేకమైందని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నారు. దేశ ప్రధానిగా భారత సమాజానికి ఆమె అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, జిల్లా కార్యదర్శులు చిట్టె వెంకటేశ్వర్లు, వాంకుడోతు కొమ్మాలు, సహాయ కార్యదర్శి వీరస్వామి, మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, యూత్ జిల్లా ఉపాధ్యక్షుడు చంటి స్వామి, నియోజకవర్గ కార్యదర్శి హెచ్చు శివకృష్ణ, మైనారిటీసెల్ రాష్ట్ర, జిల్లా నాయకులు యాకుబ్‌పాషా, రసూల్‌లతో పాటు కన్నెబోయిన వెంకన్న, మహేందర్, శ్రీనివాస్, ఉపేందర్, వెంకన్న, శోభన్‌బాబు, సురేష్, రాంచందర్, ఉపేందర్, రాజు, కిషన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కంటే రక్తదానం మిన్న

-18 సార్లు రక్తదానం చేసిన సీనియర్ పాత్రికేయులు

జిల్లా ఉపాధ్యక్షులు గంపల శివ

ఏటూర్‌నాగారం రూరల్,ప్రభాతవార్త:



అన్ని దానాల కంటే రక్తదానం మిన్న అని, సీనియర్ పాత్రికేయులు టీయూడబ్ల్యూజే ఐజేయు ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గంపల శివకుమార్ ఇప్పటికీ 18 సార్లు రక్తదానం చేసి ప్రాణదాతగా అందరికీ ఆదర్శవంతంగా నిలుస్తున్నారు. ఇంటర్ విద్య అభ్యాసం నుంచి ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌గా క్యాంపులు నిర్వహించి సేవా కార్యక్రమాలు అందించారు. పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ అందరి మన్ననలు పొందుతున్నారు. రక్తదానం చేయడం ద్వారా ఎమర్జెన్సీ సమయంలో ప్రమాదాలు జరిగినప్పుడు, గర్భిణీ స్త్రీలకు ప్రసవం సమయంలో రక్తం ఎక్కించడం ద్వారా వారి ప్రాణాలు కాపాడిన వారవుతారు. ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాలలో రక్త నిల్వ కేంద్రాలలో అత్యవసర సమయంలో రక్తం నిల్వలు లేకపోవడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులు ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యవసర సమయంలో బ్లడ్ బ్యాంకులో ఎప్పుడు రక్తం నిల్వలు ఉండే విధంగా బ్లడ్ డోనర్స్ స్పందించి రక్తదానం చేసి ప్రాణాలని కాపాడాలని అన్నారు. విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని అన్నారు. నేటి సమాజంలో రక్తం కొరత ఉండకుండా బ్లడ్ బ్యాంకులలో రక్తం నిల్వ ఉండే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ సభ్యులు వహీద్, కర్ర రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ స్లిప్పుల పంపిణీ



**తుర్కపల్లి, ప్రభాతవార్త :**
తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో బీఎల్వో తునికి సులోచన గ్రామస్తులకు ఆదివారం ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ఎన్నికల అధికారుల ఆదేశానుసారం గ్రామంలో ఇంటింటికి తిరిగి ఓటరు స్లిప్పులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తునికి చింటూ, మహమ్మ్ హాజీ, మల్లేష్‌గౌడ్, పోశయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అష్టభుజ దుర్గాదేవి ప్రతిష్టా మహోత్సవం



**తుర్కపల్లి ప్రభాతవార్త:**
తుర్కపల్లి మండల కేంద్రంలోని డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య గృహము నందు అష్టభుజ దుర్గాదేవి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని వేద బ్రాహ్మణులు వెన్న కూచి రమాకాంత్ శర్మ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, జలాధివాసం, షేయాదివాసం, పల, పుష్పాదివాసం, పంచామృత అభిషేకాలు, యంత్ర విగ్రహ ప్రతిష్ట సంబంధిత హోమాలు, పూర్ణాహుతి, బలి కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంబటి వినోద్ కుమార్, డాక్టర్ అంబటి శ్వేత, అంబటి విద్యాసాగర్, శ్రీలత, డాక్టర్ కరుణాసాగర్, డాక్టర్ సునీత, పురోహితులు అరవింద్ శర్మ, చైతన్య శర్మ, సాయి కుమార్ శర్మ, పెండెం రవి, పెండెం శ్రీనివాస్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.చీ

## డాక్టరేట్ పొందిన రేపాక వాసి



**అడ్డగూడూరు, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని డీ.రేపాక గ్రామానికి చెందిన సూరారం సురేష్‌కుమార్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం నుండి శనివారం డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన సురేష్‌కుమార్ మాట్లాడుతూ .. తనకు డాక్టరేట్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాజేష్‌కుమార్, సత్యనారాయణ, సునీల్, దీప్లా ప్రొఫెసర్‌లు తమ విలువైన సమయాన్ని తనకు కేటాయించి పరిశోధనకు ఎంతో సహకరించారని, వారి కృషి కారణంగానే తన ప్రతిభకు ఇంతటి గుర్తింపు లభించినదని, వారి ఇరువురికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. వందేళ్ళ చరిత్ర కలిగిన ఓయూ నుండి తనకు డాక్టరేట్ రావడం తనకు ఎంతో సంతృప్తిని కలిగించిందని తనకు లభించిన ఈ గుర్తింపును పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి వినియోగిస్తానని సురేష్‌కుమార్ ప్రకటనలో తెలిపారు.

## నేడు జరిగే కేటీఆర్ రోడ్ షోకు విజయవంతం చేయండి

**వలిగొండ, ప్రభాతవార్త :**
నేడు వలిగొండ పట్టణంలో జరిగే బీఆర్ఎస్ పాఈర్ట వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రోడ్ షోను ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. అనంతరం హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మొగిళ్ళ శ్రీనివాస్, మండల రైతు కో.ఆర్డినేటర్ పడమటి మమత, మహిళా విభాగం అధ్యక్షురాలు మద్దెల మంజుల, బీఆర్ఎస్ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా సాగుతున్న బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం



**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**
ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కామునిగూడెంలో ఇంటింటింకి తిరుగతూ కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రస్తుత మెనిఫెస్టోని ప్రజలకు చెప్తూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ యాస కవిత, రైతు బంధు మండల కో.ఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, రైతు బందు జిల్లా డైరెక్టర్ బీసు ధనలక్ష్మి చందర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బూడిద శేఖర్‌గౌడ్, రైతు కో.ఆర్డినేటర్ నాతి రాజుగౌడ్, వార్డు మెంబర్ లోడి లావణ్యమధుగౌడ్, తవిటి పద్మ, తవిటి లక్ష్మి, మాధవి, పార్టీ సీనియర్ నాయకులు ఎలేందర్, కృష్ణమూర్తి, శ్రీను, తిరుమలరెడ్డి, లింగయ్య, యూత్ నాయకులు నవీన్, వెంకన్న, హమద్, సాయిరామ్, రాజు, సతీష్, మహేందర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేది కాంగ్రెస్ పార్టీయే


### కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



**వలిగొండ, ప్రభాతవార్త :**
డిశంబర్ 30న జరిగే సాధారణ ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీనే అని, రాష్ట్రంలో ఏర్పాటు అయ్యేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ప్రచారంలో భాగంగా మండలంలోని ఆరూర్, అప్పురెడ్డిపల్లి, తుర్కపల్లి గ్రామాలలో ఇంటింటికి కాంగ్రెస్ 6 గ్యారంటీలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్వర్తి గ్రామానికి చెందిన ఆరుగురు వార్డు సభ్యులు బీఆర్ఎస్ పార్టీ చెందిన వారు మాజీ సర్పంచ్ మల్లం శ్రీను, మాజీ ఉపసర్పంచ్ ఉక్కుర్తి స్వామి, గ్రామశాఖ అధ్యక్షుడు వెంకటేశంల ఆధ్వర్యంలో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ .. తెలంగాణ ఇచ్చిన తల్లి రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని, రాష్ట్రంలో ఇప్పుడు కాంగ్రెస్ గాలి వీస్తుందని, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు చరమగీతం పలికి కాంగ్రెస్ పార్టీని స్వాగతిస్తున్నారని, రాష్ట్రంలో 50 సీట్లు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాకిటి పద్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, తుమ్మల యుగేందర్‌రెడ్డి, పాశం సత్తిరెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**
యాదగిరిగుట్ట పట్టణం గొంగిడి నిలయంలో ఆలేరు నియోజకవర్గ వివిధ గ్రామాల కాంగ్రెస్, బీజేపీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామా చేసి స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మోటకొండూరు మండలం ఇక్కుర్తి పెద్ద బావి గ్రామాల నుంచి 150 మంది, బొమ్మలరామారం మండల కేంద్రం నుంచి 150 మంది, మోటకొండూరు మండల కేంద్రం నుండి హమాలీ సంఘం, సిఐటియు నాయకులు అలాగే మోటకొండూరు మండల కేంద్రం నుండి 100 మంది, బొమ్మలరామారం మండలం చీకటి మామిడి గ్రామం నుంచి 100 మంది, రాజాపేట మండలం కురారం గ్రామం నుంచి 50 మంది, రాజాపేట మండలం చల్లూరు గ్రామం నుంచి 50 మంది స్వచ్ఛందంగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి డిసిసిబి చైర్మన్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మే స్థితిలో ఆలేరు ప్రజలు లేరని అన్నారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ తప్పకుండా ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించవలసిందిగా కోరారు. భారీ మెజారిటీతో బీఆర్ఎస్ గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు.






## మృతుడి కుటుంబానికి గొంగిడి సునీత ఆర్థిక సహాయం



**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**
మండలం కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన గట్టు చంద్రయ్య (49) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, స్థానిక ఎంపీటీసీ యాస కవిత, రైతు బంధు మండల కో.ఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, జిల్లా డైరెక్టర్ కోరే భిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి బూడిద శేఖర్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు కోరే వెంకన్న, గ్రామ రైతు కో.ఆర్డినేటర్ నాతి రాజు, సీనియర్ నాయకులు గట్టు శంకర్, గట్టు శేఖర్, శ్రీను, ఇస్తారి వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఉపసర్పంచ్ ఆర్థిక సహాయం



**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**
ఆత్మకూరు(ఎం) మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో స్వీపర్‌గా విధులు నిర్వహించే ఎం.డీ.షర్ఫుద్దీన్ అనారోగ్య కారణం వలన మృతిచెందడంతో గ్రామ ఉపసర్పంచ్ మారపాక అంజయ్య మృతుడి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. షర్ఫుద్దీన్ అకాల మృతిపట్ల సానుభూతిని వ్యక్తం చేశారు. అతని ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా శ్రద్ధంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ దయ్యాల రాజు, గాదె ఎల్లేష్, ఆంక్షావలి, నభి సాహెబ్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో హెల్త్ క్యాంప్

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**
రాచకొండ కమిషనరేట్ పరిధిలోని యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఏసిపి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో స్థానిక శ్రీ యాదగిరి హాస్పిటల్ సౌజన్యంతో డాక్టర్ స్రవంతి పర్యవేక్షణలో పోలీస్ సిబ్బందికి బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి శివరామ రెడ్డి, సిఐ రమేష్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# అభివృద్ధి చేశా..జనంలోకి మళ్ళీ వచ్చాను..!

## -బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి

## -పరకాలలో విస్తృత ప్రచారం

*పరకాల, నవంబర్ 19, ప్రభాతవార్త*

ప్రజా సంక్షేమానికి అర్థం చెప్పాం కాబట్టే మేం మళ్ళీ ప్రజల మధ్యకు వచ్చి ఓట్లు అడగడానికి తిరుగుతున్నామని పరకాల ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి పునరుద్ఘాటించారు.ఆదివారం ఆయన పరకాల మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు.ఈ మేరకు ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు పూలు చల్లుతూ కోలాట ప్రదర్శనలు,నృత్యాలు చేస్తూ ఘన స్వాగతాలు పలికారు.మహిళలు ఆయన నుదిటిపై బొట్టుపెట్టి హారతులు ఇచ్చారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పరకాల అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధికి అర్థం చెప్పిన ఘనత





తమకే చెందాయని అన్నారు.2014లో తాను గెలిచాక పరకాల ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధ చూపానన్నారు. కుల,మత రాజకీయాలకు అతీతంగా కొనసాగిన తాను పరకాల ప్రాంత అభివృద్ధికి చేపట్టిన సంక్షేమ పథకాలు చరిత్రలో ఒక మైలు రాయిగా నిలిచిపోయాయన్నారు.5500 కోట్ల నిధులతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని వివరించారు.

**పరకాల పట్టణానికి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసాం..**

పరకాల పట్టణంలో కోట్లాది నిధులతో అభివృద్ధి,పరకాల ప్రజల చిరకాల కోరికైన రెవెన్యూ డివిజన్‌ని ఇచ్చిన నాయకుడు కేసీఆర్‌కి మద్దతు తెలుపుతూ మూడోసారి ముఖ్యమంత్రిని చేస్తూ పరకాలలో గులాబీ జెండా ఎగరవేయాలని ధర్మారెడ్డి అన్నారు.పరకాల పట్టణంలోని వార్డులో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ సహకారంతో పరకాల పట్టణానికి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసానని,పరకాల ప్రజల చిరకాల కోరిక రెవెన్యూ డివిజన్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో తీసుకువచ్చానని అన్నారు. బిజెపి పార్టీ చెప్పే మాయమాటలు నమ్మి పోసపోవద్దని,జన్ ధన్ అకౌంట్ ద్వారా 15 లక్షల రూపాయలు ఇస్తానని చెప్పిన బిజెపి పార్టీని నిలదీయాలని పిలుపునిచ్చారు.డిసెంబర్ 30న పోలింగ్ రోజు మొదటి బాక్స్‌లో మూడోవ నెంబర్ మీద కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ నాడు ఏ పేదలను,ఏ పేద వర్గాల ప్రజలను పట్టించుకోలేదని,కాబట్టి మంచి చేసే నాయకులను ఎన్నుకోవాలని ప్రజలను కోరారు. కేవలం పదేండ్లలో బిఆర్ఎస్ చరిత్రలో విన్న టువంటి పనులు, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు చేపట్టిందని చెప్పారు.బిఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలు ప్రతి గడపకు వెళ్లి ప్రజా మ్యానిఫెస్టోను వివరించాలని అన్నారు.

**కాంగ్రెస్ పార్టీ దళిత కోసం పది పైసలు ఇవ్వలేదు.**

కాంగ్రెస్ అంటేనే దళిత గిరిజన వ్యతిరేకి పార్టీని,బిఆర్ఎస్ అంటేనే దళిత గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపిన పార్టీ అని అన్నారు.అందుకే గిరిజనులు తమకు తామే పాలించుకోవాలని సదుద్దేశ్యంతో తాండలను పంచాయతీలుగా మార్చిన ఏకైక సీఎం కేసీఆర్ అని,గిరిజనులు అంటే అంత ప్రేమ ఉంటే అరవై ఏండ్లలో చేయలేదో కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలని అన్నారు దశాబ్దాలుగా ఉన్న పోడు భూముల పట్టా సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు.వందేళ్ల చరిత్ర అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ ఏనాడైనా దళితులకు పది పైసలు ఇచ్చిందా అన్నారు.దేశంలోనే కాదు ప్రపంచంలోనే తొలిసారిగా తెలంగాణలో దళితులకు దళితబంధు కింద పది లక్షలు,మైనార్టీలకు మైనార్టీ బంధు కింద లక్ష రూపాయలు,బీసీలకు బీసీ బంధు కింద లక్ష రూపాయలు ఎలాంటి వడ్డీలేకుండా ఇస్తు ఏకైక



సీఎం కేసీఆర్ అని తెలిపారు. ముదిరాజ్‌లకు చేపపిల్లల పంపిణీ, నేతన్న గీతన్నలకు 5 లక్షల భీమాతో పాటు నెలకు ఆసరా రెండు వేల రూపాయలు ఇస్తుంది బిఆర్ఎస్ పార్టీని,ఉమ్మడి రాష్ట్రంలో పదేండ్లలో కాంగ్రెస్ ఇచ్చింది పదివేల ఉద్యోగాలు అయితే తెలంగాణ ఏర్పడిన పదేండ్లలోనే లక్ష అరవై వేల సర్కార్ కొలువు లిచ్చింది బిఆర్ఎస్ పార్టీని,మెగా టెక్స్ టైల్ ద్వారా యువతకు ఉపాధి ఇప్పుడు లభిస్తుందని, రానున్న రోజుల్లో లక్షల ఉద్యోగాలు వస్తాయని, కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు,విద్యుత్ లేక సబ్ స్టేషన్ల దగ్గర రైతుల ధర్నాలు,తాగునీటి కోసం ఇదే పరకాలలో ఆడబిడ్డలు ఖాళీ బిందెలతో ధర్నాలు రాస్తారోకులు చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే కుమారులు

**నాగజ్యోతిని గెలిపించాలని**

**ఇంటింటి ప్రచారం**

**సిఎం కెసిఆర్ తోనే ములుగు జిల్లా అభివృద్ధి**

**సూర్యనేని మురళీధర్‌రావు, సూర్యనేని ప్రసాద్‌రావు**



**వెంకటాపూర్, నవంబర్ 19, ప్రభాతవార్త :**

బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ సూర్యనేని రాజేశ్వర్ రావు కుమారులు సూర్యనేని మురళీధర్ రావు, సూర్యనేని ప్రసాద రావు సోదరులు ప్రచారం నిర్వహిస్తున్నారు. బడే నాగజ్యోతి గెలుపు కోసం ఆదివారం వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలోని రాజేశ్వర్ రావు పల్లె, పూసబేర్ల పల్లె, రామ్‌నాథ పల్లె, ఎస్‌వి కాలనీ తదితర గ్రామాల్లో స్థానిక కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో మాట్లాడుతూ సిఎం కెసిఆర్ తోనే ములుగు జిల్లా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో యాభై ఏళ్ల కాంగ్రెస్ పాలనలో జరగని అభివృద్ధి జరిగిందని అన్నారు. రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, రుణమాఫీ, బీసీ బంధు, గృహలక్ష్మీ వంటి పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుందని అన్నారు. భారత దేశంలో ఏ రాష్ట్రంలోని విధంగా 24 గంటల ఉచిత కరంటు రైతులకు అందించి వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ములుగు జిల్లా ఏర్పాటు జరిగి ఎనలేని అభివృద్ధి జరిగిందని అన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో డిసిసిబి డైరెక్టర్ ఎర్రబెల్లి గోపాల్ రావు, సర్పంచ్ గట్టు కుమార స్వామి, గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్, నాయకులు వీరగాని సాంబయ్య, నడిగొట్ల సుదర్శన్, పత్రి దశరథం, చంద్రగిరి రాజయ్య, అంతటి మొగిలి, గోస్కుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

*ఐనవోలు,ప్రభాతవార్త*



మండలంలోని పంతిని గ్రామానికి చెందిన తరాల ఎల్లయ్య ఇటీవల మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బరిగెల సదానందం,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మృతుడి కుటుంబాని ని ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ పరామర్శలో నాయకులు ఉప్పరి కొమ్మలు,కొలిపాక రాజు, ఉప్పరి రాజు,నస్కూరి సారయ్య, ముంజ బిక్షపతి,ముంజ ఉప్పలయ్య,కొత్తూరి బాబు,బుర మల్లయ్య, బుర ఎల్లేశం,జన్ను సురేష్,దాట్ల మహేష్ ఉన్నారు.

# సిఎం కెసిఆర్ ప్రజాశీర్వాద సభ

## ఏర్పాటు పనులు ప్రారంభించిన ఎమ్మెల్సీ

**ములుగు, నవంబర్ 19, ప్రభాతవార్త :**



ఈ నెల 24న ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు గ్రౌండ్స్‌లో నిర్వహించబోయే సిఎం ప్రజాశీర్వాద సభ పనులను ములుగు బిఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జీ, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం హెలీ ప్యాడ్ ల్యాండింగ్ స్థలాన్ని పార్కింగ్ స్థలాన్ని రెడ్ కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ లక్ష మందితో ఈ నెల 24న సిఎం ప్రజాశీర్వాద సభను నిర్వహించను న్నామని తెలిపారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా లక్ష మందికి సీటింగ్ అరెంజ్‌మెంట్, పార్కింగ్ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాల ఎన్నికల ఇంచార్జీ సాంబారి సమ్మారావు, నాలుగు మండలాల ఇంచార్జీ మెట్టు శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మండల అధికార ప్రతినిధిగా చొప్పరి రాజు

*మల్హర్‌రావు, నవంబర్ 19, ప్రభాతవార్త*



బిజెపి మండల అధికార ప్రతినిధిగా మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన చొప్పరి రాజును నియమిం చినట్లు బిజెపి మండల అధ్యక్షుడు ముడితనపెల్లి ప్రభాకర్ ఆదివారం నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. ఈసందర్భంగా చొప్పరి రాజు మాట్లాడుతూ..బిజెపి మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల సునీల్ రెడ్డి గెలుపే లక్ష్యంగా మండలంలో గ్రామగ్రామాన బిజెపి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన సునీల్ రెడ్డికి అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు, మండల ఇంచార్జ్ పాగే రంజిత్, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నాన్నను ఆశీర్వదించి గెలిపించండి : కుంభం శ్రీరామ్‌రెడ్డి





**బీబీనగర్, నవంబర్ 19 ప్రభాతవార్త :** బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ అనిల్ తనయుడు కుంభం శ్రీరామ్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేస్తూ ఓటర్లకు ఆరు గ్యారంటీ పథకాలపై విస్తృత ప్రచారం కల్తిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న దళిత బంధు బిసి బంధు నియోజవకర్గంలో ఒక్కరిద్దరికి మాత్రమే వచ్చిందని, అది కూడా అధికార పార్టీ వారికే ఇచ్చి గొప్పగా చెప్పుకుంటున్నారన్నారు. దళిత బంధు పథకం ద్వారా దళితులను ధనవంతులను చేస్తామని చెప్పకుంటూ గొప్పలు చెప్పుకునే బిఆర్ఎస్ నాయకులు నియోజవకర్గంలో ఎంత మందికి దళిత బంధు ఇచ్చి దళితులను ధనవంతులను చేశారో చెప్పాలన్నారు. తెలంగాణ వస్తే నీల్లు నిధులు, నియామకాలు జరుగుతాయని ఆశపడితే ఆశ నిరాశగానే మిగిలిందన్నారు. యువత ఉద్యోగాలు లేక నిస్సాహాయ స్థితిలో ఉన్నారన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి బహుమతిగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని, తండ్రి అనిల్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం తనయుడు శ్రీరామ్‌రెడ్డి ప్రజలను వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గండు వసంత బసవయ్య యాదవ్, నాయకులు చెరుకు అచ్చయ్యగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, బాలరాజు, నరసింహా, కొండు రాజు, సత్తయ్య, రాసాల శివ, మద్దిమధు లింగం తదితరులున్నారు.

### జైనపల్లి గ్రామంలో భర్త కోసం..

మండలంలోని జైనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సతీమని కిరణ్ జ్యోతిరెడ్డి ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. తన భర్తను గెలిపిస్తే భువనగిరి నియోజకర్గ ప్రజలకు మరింత అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించ కోసం పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో దూడల మధు, నరేందర్‌రెడ్డి, బాలనర్సింహాగౌడ్, శ్రీనివాస్, కరుణాకర్, మైలారం మహేష్, బెజ్జంకి అమరేందర్‌రెడ్డి, రవీందర్, భాను, రాజు, జహాంగీర్, బాలరాజు, మహేష్, నవీన్ తదితరులున్నారు.



## ఎన్నికల నియమావళిపై అవగాహన కార్యక్రమం



**మునగాల ప్రభాతవార్త:** మునగాల పోలీస్ స్టేషన్ పరిధిలోని నరసింహుల గూడెం, కలకోవ గ్రామాలలో ఎన్నికల నియావళిపై పోలీసు కళాబృందం చేత, పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మన గ్రామం పోలీసు రికార్డ్స్ నందు సమస్యాత్మక పోలింగ్ గ్రామాలుగా ఉన్నాయని, పరిస్థితులు మారాలి, గ్రామంలో శాంతియుత వాతావరణంలో జీవనం సాగాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి అనే ఉద్దేశ్యంతో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎష్ ఆదేశాల మేరకు డీఎస్పీ, సీఐల పర్యవేక్షణలో ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎస్ఐ లోకేష్, ఏఎస్ఐ మల్సూర్ తెలిపారు. కళా బృందం సాంస్కృతిక కార్యక్రమంలో ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రజలు క్షణికావేశనికి లోనై గొడవలు, తగాదాలు పెట్టుకోవద్దని, సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల సమక్షంలో, గ్రామ పెద్దలు సమక్షంలో పరిష్కారించుకోవాలని, ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి పోలీసు రక్షన కల్పిస్తారు అని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పౌరులు, పోలీసు కళాబృందం వారు పాల్గొన్నారు.

# హత్య రాజకీయాలు చేసిన ఘనత కాంగ్రెస్‌దే -బొల్లం





**మునగాల, ప్రభాతవార్త :** హత్యా రాజకీయాలను ప్రోత్సహించి నర్సింహుల గూడెంలో శవ రాజకీయాలు చేసిన కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం నర్సింహులగూడెం, రేపాల, విజయరాఘవపురం, కృష్ణనగర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 20 ఎళ్ళుగా నర్సింహులగూడెంలో అనేక మంది హత్యలకు గురైయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హత్యలకు కారకులెవరో ప్రజలు గమనించాలన్నారు. గతంలో కోదాడ నియోజకవర్గంలో గెలుపొందిన ఇద్దరు ఎమ్మెల్యేల అండదండలతోనే గ్రామంలో వరసగా హత్యలు జరిగాయని ఆరోపించారు. బొంత శ్రీనివాస్ రెడ్డి హత్య అనంతరం గ్రామంలో ప్రశాంత వాతావరణం కోసం కృషి చేద్దామనే అంగీకారాన్ని కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని తెలిపారు. తిరిగి 2014లో జూలకంటి పులిందర్ రెడ్డి హత్య చేశారని చెప్పారు. హత్యా రాజకీయాలను ప్రోత్సహించే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి ప్రజలు కష్టాల పాలు కావద్దని సూచించారు. తాను 2018లో ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటి నుంచి గ్రామంలో హత్యలకు ఆందోళనలకు తెర పడిందన్నారు. ఓట్ల కోసం మాయమాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీని నమ్మవద్దన్నారు. తనపై 2018 ఎన్నికలో ఓడిపోయి పద్మావతి అడ్రెస్ లేకుండా పోయిందని చెప్పారు. కనీసం కరోనా కష్టకాలంలో కూడా ఆమె ప్రజల వైపు కన్నెతి చూడలేదన్నారు. అలాంటి వారికి ఓట్లేస్తే గ్రామంలో హత్యలు, కొట్లాటలు, సమస్యలు తప్పవని హెచ్చరించారు. సంక్షేమ పథకాలను అమలు చేసే బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. నిరంతరం ప్రజల కోసం పనిచేసే తనకు మరొసారి అవకాశం ఇవ్వాలని, కారు గుర్తుపై ఓటు వేసి మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకరి అజయ్‌కుమార్, కచ్చిపాల వేణుయాదవ్, కందుల మధు, పీ.రమేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

## వాయిలసింగవరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ఎన్నికల ప్రచార కార్యక్రమం



**అనంతగిరి, ప్రభాతవార్త :** అనంతరగిరి మండలం వాయిలసింగవరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింట ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటెయ్యమని ఓటర్లలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బుర్రా రజిత చినవెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు, అనంతగిరి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి కొల్లు సుబ్బారావు, గ్రామశాఖ అధ్యక్షుడు గుండుపల్లి వెంకన్న, మండల బీఆర్ఎస్ యూత్ కార్యదర్శి కంటు శ్రీకాంత్, వార్డు మెంబర్‌లు బొడ్డుపల్లి ప్రవీణ్, మేళ్ళచెర్వు గురవయ్య, మన్నెంలింగయ్య, బీఆర్ఎస్ నాయకులు కాకాని వెంకటేశ్వర్లు, గూడపూరి పున్నయ్య, బుర్రా పెద్ద వెంకన్న, దేవులపల్లి నాగరాజు, బుర్రా సతీష్, జకరయ్య, గరిడేపల్లి సత్యం, బొల్లం వలరాజు, ఆకారపు కిరణ్, నందిగామ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తాం

### కాంగ్రెస్ మాజీ సిఎల్‌పి నేత జానారెడ్డి



**నాగార్జునసాగర్, నవంబర్ 19, ప్రభాతవార్త :** ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించండి ఈ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ మాజీ సిఎల్పి నేత కుందూరుజానారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నివాస గృహంలో పైలాన్ కాలనీ చెందిన 80 మత్స్యకార కుటుంబాలు వివిధ పార్టీలకు చెందినవారు జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. నందికొండ మున్సిపాలిటీలోని 10వ వార్డు కౌన్సిలర్ తిరుమల కొండ మోహన్ రావు తొమ్మిదో వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణఆధ్వర్యంలో ఈమత్స్యకార సంఘం ప్రజలు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ అభ్యర్థి జైవీర్‌రెడ్డి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే ఈరాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం వద్ద చేపల వేట చేస్తున్న మత్స్యకారుల సంఘం అధ్యక్షులు చోటా బాబా, రాగి శ్రీను, రాగి గోపి, బుచ్చయ్య, కృష్ణ, షేక్ అక్బర్‌పాష, నరసింహ, ప్రసాద్ శివశంకర్, అంజి రాజు నవీన్ సురేష్ పాల్గొన్నారు.

# రూ.2570 విలువ గల మద్యం బాటిళ్లు సీజ్

### కొండమల్లేపల్లి 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని స్థానిక సాగర్ రోడ్డులో గల శ్రీ ఆంజనేయ హోటల్‌లో 13 క్వార్టర్ల మద్యం సీసాలను సుమారుగా రూ.2570 విలువైన మద్యాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ పట్టుకున్నారు. మద్యాన్ని సీజ్ చేసి ఎన్నికల నియామవళికి విరుద్ధంగా మద్యం పట్టుబడడంతో హోటల్ యజమాని రమావత్ శ్రీనుపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ వీరబాబు తెలిపారు.

# విద్యతోనే సమాజంలో ఉన్నత విలువలు

## -తెలంగాణ విద్యా వంతులు వేదిక రాష్ట్ర బాధ్యులు అంబటి నాగయ్య

కోదాడ రూరల్ ప్రభాతవార్త:

విద్యతోనే సమాజంలో ఉన్నత విలువలు పెంపొందుతాయని తెలంగాణ విద్యా వంతుల వేదిక రాష్ట్ర బాధ్యులు అంబటి నాగయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల ఆడిటోరియంలో ఎమ్మెస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రైవేట్ పాఠశాల, జూనియర్, డిగ్రీ, ఫార్మసీ, ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్య, ఉపాధ్యాయుల సిబ్బంది ఆత్మీయ సమావేశంలో వారు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం విద్యా విలువల యొక్క పరిరక్షణ అనేది చాలా ముఖ్యమైనదని అన్నారు. నేటి సమాజంలో విద్యకు ప్రభుత్వాలు సరైన ప్రాధాన్యతను ఇవ్వటంలో పూర్తిస్థాయిలో విఫలమయ్యారని అన్నారు. విద్యా వ్యవస్థలో పెనుమార్పులు రావాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల పలు డిమాండ్లతో కూడిన తీర్మానం చేశారు. ఈ సమావేశంఓల కేజీ టూ పీజీ ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థల రాష్ట్ర నాయకులు పందిరి నాగిరెడ్డి, యాజమాన్య సంఘాల నాయకులు ముత్తినేని సైదేశ్వరరావు, శ్రీధర్, పాఠశాల ఉపాధ్యాయుల కన్వీనర్ నాగమణి, కళాశాల ఉపాధ్యాయుల సంఘ బాధ్యులు చిలక రమేష్, ఎంఎస్ విద్యా సంస్థల సీఈఓ ఎస్ఎస్ రావు, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.



# ఖానాపురంలో బీఆర్ఎస్ గడపగడపకు ప్రచారం

అనంతగిరి ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపును ఆకాంక్షిస్తూ అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో ఆ పార్టీ నాయకులు గడపగడపకు ప్రచార కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. మల్లయ్య యాదవ్ గెలుపును కోరుతూ బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం గడిచిన 10 ఏళ్లలో చేసిన అభివృద్ధిని ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలని ప్రజలను కోరారు. ఖానాపురం గ్రామంలో అనేకమంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్, రైతుబంధు, రైతు భీమాకు సంబంధించి పథకాలలో అనేక మందికి లబ్ధి చేకూరిందని వారు గుర్తు ఏశారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గృహలక్ష్మితో పాటు దళిత బంధు పతకం అమలు చేసి తీరుతామని వారు హామీ ఇచ్చారు. ప్రచార కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు గింజుపల్లి రమేష్, గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు, మాజీ సర్పంజ్ గింజుపల్లి రఘు, మాజీ



ఎంపీటీసీ సోమపంగు నాగేశ్వరరావు, భారీ సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థిని

నడిగూడెం, నవంబర్ 19 ప్రభాతవార్త:



మానవ జీవన విధానంలో ప్రకృతి పాత్ర అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న షేక్ నజ్మీన్ రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతిని సాధించింది. సూర్యాపేటలో నిర్వహించిన జిల్లాస్థాయి ఉపన్యాస పోటీల్లో ప్రథమ స్థానాన్ని సాధించి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతిని పొందింది. మెమోంటో, నగదు బహుమతిని అందజేసి బాలికను అభినందించారు. ఎంఈఓ సలీం షరీఫ్, పాఠశాల ఉపాధ్యాయులు బాలికను అభినందించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఆర్థిక సహాయం చేసిన క్లాస్‌మెట్స్

**కేతేపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త:** ఇటీవల అనుకోకుండా కరెంట్ షాక్‌తో మరణించిన మిత్రుడు వడ్డె వంశికీ చీకటిగూడెం గ్రామానికి చెందిన 2015.16 ఎస్ఎస్‌సి బ్యాచ్ తరపున రూ. 15వేలు ఆర్థిక సహాయం చేయ్యడం జరిగింది.



# ఈనెల 21న సాయిమందిరం 18వ వార్షికోత్సవం

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 19:

హాలియా మున్సిపాలిటీలోని శ్రీ షిరిడి సాయిమందిరం 18వ వార్షికోత్సవ్వా ఈనెల 21వ తేదీ మంగళవారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు సాయిమందిరం అధ్యక్షులు తేలపోలు శేఖర్ అదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 18వ వార్షికోత్సవం సందర్భంగా సాయిమందిరంలో మంగళ వారం తెల్లవారుజామున కాగడ హారతి, 108 కలశాలతో సాయినాధునికి అభిషేకం, చందనోత్సవం, ఉదయం సంస్థాన్ హారతి, ధునిపూజ, సామూహిక భజనకార్యక్రమం, మధ్యాహ్న హారతి, అదే విధంగా బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి సహాకారంతో మహాన్నదాన కార్యక్రమం, సాయంత్రం సామూహిక విష్ణు సహాస్ర నామ స్తోత్ర పారాయణం, హాలియా పురవీధుల్లో కొలాటాల నడుమ సాయినాధుని శోభయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వార్షికోత్సవ కార్యక్రమానికి మున్సిపాలిటీ పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్ధ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు. అయన వెంట కార్యదర్శి బానోతు సక్రునాయక్, కోశాధికారి మిట్టపల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తాళం పగలు కొట్టి దొంగతనం

కోదాడ రూరల్,ప్రభాతవార్త:

ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి, దొంగతనానికి పాల్పడి ద్విచక్ర వాహనంతో పాటు, 20 పట్టు చీరలను దొంగతనం చేసిన సంఘటన కోదాడ పట్టణంలోని శివ సాయి నగర్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 17వ తారీకు శుక్రవారం రావుల గంగయ్య, రిటైర్డ్ టీచర్, తన ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లి తిరిగి శనివారం ఇంటికి వచ్చారు. తన ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళము పగులగొట్టబడి ఉంది. ఇంటిలో గల బుల్లెట్ బైక్, 20 పట్టు చీరెలను గుర్తు తెలియని దొంగలు దొంగలించుకొని పోయ్యారని రావుల గంగయ్య ఫిర్యాదు ఇవ్వగా కోదాడ పట్టణ ఇన్‌స్పెక్టర్ టి.రాము కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

కేతేపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త:



ఇనుపాముల గ్రామంలో శనివారం సుమారు 11గంటల సమయంలో పుణ్యమూర్తి శ్రీను తండ్రి కీ.శే. సైదులు వయస్సు 42,కులం యాదవ్, వృత్తి వ్యవసాయం అను అతను వ్యవసాయ దిగుబడులు సరిగ్గా రాకా, కూతురు వివాహం ఎలా చేయాలో అని మనస్థాపం చెంది ఇనుపాముల గ్రామ శివారులో పారక్వాట్ గడ్డమందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా, వైద్యం పోందుతూ ఆదివారం ఉదయం 7.42 ని.లకు ఓజన్ హాస్పటల్ హైద్రాబాద్‌నందు చనిపోయాడు. మృతుని భార్య పుణ్యమూర్తి మంగమ్మ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కె.రాధాకృష్ణ తెలిపారు.

# శ్రీకోదండరామచంద్రస్వామి తిరుకళ్యాణం కరపత్రాల ఆవిష్కరణ

మునగాల, ప్రభాతవార్త :



మునగాల మండల పరిధిలోని నరసింహాపురం గ్రామంలో వేంచేసి ఉన్న స్వయంభు శ్రీకోదండరామచంద్రస్వామి తిరుకళ్యాణం,(తిరుణాళ్ళ) సందర్భంగా ఈ నెల 27వ తేదీ సోమవారం రాత్రి 12 గంటలకు స్వామి వారి కళ్యాణం, మరుసటి రోజు మంగళవారం ఉదయం 10 గంటలకు రంగనాథ స్వామి వారి కళ్యాణం జరుపబడునని, కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆదివారం నరసింహాపురంలో శ్రీకోదండ రామచంద్రస్వామి వారి ఆలయంలో ఆవిష్కరించారు. స్వామి వారి కళ్యాణాన్ని పురస్కరించుకుని దేవాలయంలో తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవాలయం ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు తెలియజేశారు. కళ్యాణం సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పూర్తిస్థాయిలో తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీముడుంబై శేషాచార్యులు, గ్రామ ఇంచార్జ్, ఉపసర్పంచ్ అల్లి పద్మ, గ్రామపెద్దలు బొమ్మ చిన్న వెంకన్న, కారంగుల సైదులు, వేమూరి సత్యనారాయణ, అల్లి చిన్నరామయ్య, కేశగాని వెంకన్న, భారి లక్ష్మయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు బాణాల శ్రీను, చెర్వుపల్లి పిచ్చయ్య, పంగ సాయి తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేస్తాం

కోదాడ రూరల్,ప్రభాతవార్త:



కోదాడ యువతకు స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే, కోదాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని కట్టకొమ్ముగూడెం రోడ్‌లోని క్రీడా మైదానంలో ఆదివారం పట్టణానికి చెందిన యువకులను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అందమైన, సుందర పట్టణంగా కోదాడను తీర్చిదిద్దడమే తన లక్ష్యమని అన్నారు. కోదాడలో శాంతి భద్రతల విషయంలో రాజీలేదన్నారు. గత పాలనలో బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించి చెప్పే బాధ్యత యువతదే అన్నారు. కోదాడ అభివృద్ధి విషయంలో ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని దీటుగా తిప్పికొట్టే బాధ్యతను యువతనే తీసుకోవాలన్నారు. కారు గుర్తును గెలిపించుకుని భవిష్యత్తును నిర్మించుకుందాం అని అన్నారు.

## శాస్త్ర పరిజ్ఞానాన్ని పెంచాల్సిన బాధ్యత అందరిపై ఉంది

### డాక్టర్ మువ్వా రామారావు

**మిర్యాలగూడ, నవంబర్ 19 ప్రభాతవార్త**

శాస్త్రీయ దృక్పధాన్ని అలవర్చుకోవడం ద్వారా సమాజంలో పలు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జనవిజ్ఞానవేదిక నాయకులు డాక్టర్ మువ్వా రామారావు అన్నారు. అదివారం స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో జరిగిన జనవిజ్ఞానవేదిక రాష్ట్ర మహాసభలనుద్దేశించి అయన మాట్లాడుతూ మూఢత్వం నివారణ, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా జనవిజ్ఞానవేదిక పనిచేస్తుందన్నారు. అనంతరం జనవిజ్ఞానవేదిక జాతీయ నాయకులు,డాక్టర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ సామాజిక చైతన్యంతో పాటు శాస్త్రీయ పరిజ్ఞానం లేకపోతే సమాజం అధోగతి పాలవుతుందని, శాస్త్ర పరిజ్ఞానాన్ని పెంచాల్సి న బాధ్యత జనవిజ్ఞానవేదికపై ఉందన్నారు. అనంతరం జనవిజ్ఞానవేదిక రాష్ట్ర కమిటిని ఎన్నుకున్నారు. తెలంగాణ అధ్యక్షులుగా నర్రా రామారావు, ప్రధానకార్యదర్శిగా కందుకూరి సుదర్శన్, కోశాధికారిగా రాజమల్లయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టివిరావు, జెవివి జాతీయ అధ్యక్షులు అనుకూరి శంకరయ్య, డాక్టర్లు మురళీధర్,నాగేశ్వర్‌రావుతో పాటు జె.కొండల్‌రెడ్డి, మియాసత్తార్, గోపాల్‌నాయక్, బేగం, ప్రభాకర్, ఉదయ, రాజరత్నం, భీమార్జున్‌రెడ్డి, విజయలక్ష్మి, కొండమ్మ, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.






## భాస్కర్‌రావును గెలిపించాలని సతీమణి ముమ్మరంగా ప్రచారం

-సీతారాంపురంలో ఇంటింటి ప్రచారం..

**మిర్యాలగూడ, నవంబర్ 19 ప్రభాతవార్త**

మిర్యాలగూడ బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును గెలిపించాలని అయన సతీమణి నల్లమోతు జయ ఇంటింటి ప్రచారం చేపట్టారు. అదివారం దామరచర్ల మండలంలోని వాడపల్లి, రాశికాలనీలో బిఅర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాశి ఎంప్లాయీస్‌కాలనీలో ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకొని అభ్యర్థించారు. బిఅర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలోని అన్ని సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. గత పదేళ్లలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఈనెల 30న జరిగే ఎన్నికలో సిఎం కెసిఅర్ నాయకత్వాన్ని, ఎమ్మెల్యే భాస్కర్‌రావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ..కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కొందూటి మాధవిసిద్దయ్య, ఎంపిటిసి కామేపల్లి అనంతలక్ష్మిశ్రీనివాస్‌రెడ్డి, బిఅర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలోని 42వ వార్డు పరిధిలో గల సీతారాంపురంలో బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును గెలిపించాలని అయన సతీమణి జయ ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకొని కరపత్రాలను పంపిణీ చేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకే ఓటేసి, మరోసారి భాస్కర్‌రావును ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చీదెళ్ల సత్యవేణివెంకటేశ్వర్లు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## నేడు మిర్యాలగూడలో జరిగే కేటిఅర్ రోడ్‌షోకు వేలాదిగా తరలివాలి

### బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు

**మిర్యాలగూడ, నవంబర్ 19 ప్రభాతవార్త**



భారత రాష్ట్ర సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఅర్ రోడ్‌షో ఈనెల 20న మిర్యాలగూడ పట్టణంలో మధ్యాహ్నం 1గంటకు జరగనున్నందున మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా గులాబీశ్రేణులు వేలాది తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు కోరారు. పట్టణంలోని హనుమాన్‌పేట ప్లైఓవర్ నుండి రోడ్‌షో ప్రారంభమై సాగర్‌రోడ్డు మీదుగా రాజీవ్‌చౌక్ వరకు కార్యక్రమం జరుగుతుందని, రాజీవ్‌చౌక్ వద్ద కేటిఅర్ ప్రసంగం ఉంటుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని మిర్యాలగూడ పట్టణంతో పాటు మాడ్గులపల్లి, వేములపల్లి, మిర్యాలగూడ మండలం, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, బిఅర్ఎస్ పార్టీ నాయకులు , అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్యకార్యకర్తలు పెద్దఎత్తున జన సమీకరణ చేసి, రోడ్‌షో కార్యక్రమానికి సకాలంలో హాజరుకావాలన్నారు.

## రంగన్న ప్రచారానికి అనూహ్య స్పందన



**మాడ్గులపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త:**

మిర్యాలగూడ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలంలోని తోపుచర్ల, ఇస్కబావిగూడెం తదితర గ్రామాల్లో ఆదివారం సిపిఎం(ఐ) పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి ఎన్నికల ప్రచారంలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఘన స్వాగతం పలుకుతున్నారని వేములపల్లి వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధని శశిధర్‌రెడ్డి అన్నారు. సిపిఎం(ఐ) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి గెలుపుకోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మొద్దని, నియోజకవర్గ అభివృద్ధికి సిపిఎం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, వరలక్ష్మి, పతాని శ్రీనివాస్,రెమిడాల భిక్షం, కేసాని ల క్ష్మయ్య, మునగాల నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి భాస్కర్‌రావును గెలిపించాలి



### ఇంటింటి ప్రచారంలో మౌలాలి

**మాడ్గులపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో మిర్యాలగూడ నియోజక అభివృద్ధి, అధిక నిధులు తీసుకవచ్చి అభివృద్ధి చేశారని భాస్కర్‌రావు హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని మాడ్గులపల్లి మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు, బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు షేక్ మౌలాలి అన్నారు. మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గెలుపుకోసం మైనార్టీలతో కలిసి ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాలందరికి గులాబీ రంగు జెండా అండగా ఉంటుందని అందరూ ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుకు ముఖ్యమంత్రిగా కెసిఆర్‌కు మూడవసారి ఆశీర్వదించి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు షేక్ ఖాసీం, షేక్ ఇమామ్ ఆలీ, షేక్ సుబాహాని, షేక్ జాని, షేక్ సలీం, షేక్ జరీనాబేగం, ఖాసీంబీ, ఖాదర్‌బీ, జాన్‌బీ, ఉస్సేన్‌బీ, అబ్జాల్‌బీ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష

### ఎంపి బడుగుల లింగయ్యయాదవ్

### బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు

**మాడ్గులపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త:**

తెలంగాణకు ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత వ్వమే శ్రీరామరక్ష అని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులు అన్నారు. ఆదివారం మాడ్గులపల్లి మండలంలోని పాములపాడు, పోరెడ్డిగూడెం, చిరుమర్తి, ఆగామోత్కూర్ తదితర గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని గ్రామాలు పట్టణాలు అభివృద్ధి సాధించాలంటే తిరిగి బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. 3గంటల విద్యుత్ సరిపోతుందన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తారా నాణ్యమైన 24గంటల ఉచిత విద్యుత్ అందించే బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేస్తారా ప్రజలు, రైతులు ఆలోచించుకోవాలన్నారు. కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తరువాతనే మిషన్



భగీరథ నీళ్లు, గల్లీగల్లీకి సీసీ రోడ్లతో పాటు అభివృద్ధి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కారు గుర్తుకు ఓటు వేసి ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, పోకల శ్రీవిద్యరాజు, మహ్మద్‌మోసిన్ ఆలీ, పాలుట్ల బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

## దాతల సేవలు అభినందనీయం

**త్రిపురారం,19నవంబర్,ప్రభాతవార్త:**

పవిత్ర కార్తీక మాసంలో స్థానిక సాయిబాబా ఆశ్రమంలో నిర్వహించే మహాన్న దాన , ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.ఆశ్రమంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు మధ్యాహ్నం 12:30నుండి 3గంటలవరకు నిర్వహించే నిత్య మహాన్నదాన వితరణ కార్యక్రమంలో అన్నిరకాల మాలధారణ స్వాములు భిక్ష ఆరగించవచ్చని అన్నారు. దాతలు ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు నిర్వాహకులు రాంబాబు గురుస్వామిని అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవీ ఉపాసకులు ఎల్లయ్య స్వామి, సుధాకర్‌రెడ్డి, పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.



# గులాబీ జెండాతో నిరుపేదలకు అండ

**12 వార్డులలో సునీత గెలుపు జోరుగా ప్రచారం**

**ఆలేరు, నవంబర్ 19, ప్రభాతవార్త:** గులాబీ జెండా నిరుపేదలకు అండగా నిలిచిందని ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, మాజీ సర్పంచ్ జంపాల దశరథలు అన్నారు. ఆదివారం రోజున బహదూర్ పేట, న్యూ శాంతినగర్, పిట్టల గూడెంలో సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, దళితబంధు, బీసీబంధు, కేసీఆర్ కిట్ ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని కొనియాడారు. ప్రతి శనివారం నిర్వహించే ప్రజా దర్బార్‌లో నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసే గొంగిడి సునీతను ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కుండే సంపత్, వార్డు అద్యక్షులు వస్పరి బాలయ్య, ఆర్ఎస్ఎస్ కన్వీనర్ కుళ్ల వెంకటేస్, యూత్ అధ్యక్షులు పల్లె మహేస్, జెట్టా బాలనర్సయ్య, రాములు దొంతుల సురేష్, మహేందర్‌రెడ్డి, మదని పిలిఫ్, సంగి నాగరాజు, సుధాకర్, హరికృష్ణ, సత్తిష్, మహేస్, దీరజ్, శేఖర్, బంద్రు చందు, తదితరులు పాల్గొన్నారు.






## రఘునాధపురం వెంకటేశ్వర ఆలయంలో శ్రవణా నక్షత్ర ప్రత్యేక పూజలు




రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండలం రఘునాదపురం కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తిక మాసం ఆదివారం శ్రీ స్వామివారి జన్మనక్షత్రం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీ స్వామివారికి ఆలయ అర్చకులు సాయి కిరణ్ చార్యులు, యాదగిరి చార్యులు శ్రీ స్వామి వారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం సందర్భంగా శ్రీ స్వామివారి మూల విరాట్‌కి పంచామృతాలతో వేదమంత్రోచనాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారికి నూతన వస్త్రాలతో పూలమాలలతో శోభయమానంగా అలంకరించి శ్రీ స్వామివారికి సహస్ర నామార్చన అష్టోత్తర శతనామార్చనలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, కమిటీ సభ్యులు భోగ లక్ష్మీనారాయణ, బొద్దుల వెంకటేశం, సామల భాస్కర్, వల్లకాటి బాబురావు, బిజ్జాల ఆంజనేయులు, చింతపండు శ్రీధర్ రావు, మహేశ్వరం సుధాకర్, బల్ల నరహరి, చెన్న బాల సిద్ధులు, కటకం సంతోష్, లోక వినయ్, చిప్ప సుదర్శనన, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## భీమవరంలో ఘనంగా భద్రాద్రి రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తణుకులో ఘనంగా జరిగింది. భద్రాచలం నుండి శ్రీరామప్రచార రథం ఆదివారం అక్కడకు చేరుకుని భక్తుల నడుమ శ్రీస్వామి వారి కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. ముందుగా శ్రీరామప్రచార రథానికి రామభక్తులు నీరాజనం పలికారు. ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణమండపంలో శ్రీసీతారాములను ఆశీనులను చేసి కళ్యాణ తంతును ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ప్రాశస్త్యాన్ని కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు వివరించారు. ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, యోక్తధారణ, శుభ ముహూర్తం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు, వేదాశీర్వచనంతో కళ్యాణ తంతు ముగిసింది. ఈ సందర్భంగా వందలాది మంది భక్తజనం శ్రీస్వామి వారి కళ్యాణాన్ని కన్నులారా వీక్షించి తరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, అర్చకస్వాములు పాల్గొన్నారు.



## హైదరాబాద్ జిల్లా జడ్జిగా భద్రాద్రి వాసికి పదోన్నతి



**-పదోన్నతి పొందిన మండా వెంకటేశ్వరరావుకు ఘన సత్కారం**

**-సన్మాన సభలో పాల్గొన్న పలువురు న్యాయమూర్తులు**

భద్రాచలం ప్రభాతవార్త:
భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో పదోన్నతి పొందిన వరంగల్ సీనియర్ సివిల్ జడ్జి మండా వెంకటేశ్వరరావును ఘనంగా సత్కరించారు. వరంగల్ సీనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొందిన ఆయన హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో జిల్లా జడ్జిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ చైర్మన్‌గా హైకోర్టు బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ.. న్యాయమూర్తి మండా వెంకటేశ్వరరావు భద్రాచలంలో పుట్టి పెరిగి, న్యాయవృత్తిని స్వీకరించి, ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా నియమితులై, అంచెలంచెలుగా ఎదుగుతూ సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొంది న్యాయమూర్తిగా న్యాయ వ్యవస్థలో ఒక విశిష్ట స్థానాన్ని సంపాదించారని కొనియాడారు. అతి పేద కుటుంబంలో జన్మించి, క్రమశిక్షణ, అకుంఠితదీక్షతో ముందకు సాగుతూ పట్టువదలని విక్రమార్కుడిలా శ్రమించి, తన వృత్తిలో నిష్టాతులుగా ప్రావీణ్యం పొంది, న్యాయమూర్తిగా నిష్కలమైన తీర్పులు వెలువరించి, కక్షిదారులు, అధికారుల మన్ననలు పొంది ఉన్నత స్థానానికి చేరుకున్నారని తెలిపారు. మండా వెంకటేశ్వరరావు తన మాతృమూర్తిని గురించి, ఆమె స్ఫూర్తితోనే నేడు ఈ స్థాయికి చేరుకున్నట్లు తెలిపారు. ఎదిగిన కొడుకు ప్రయోజకుడిగా మారి, పలువురి మన్ననలు పొందడం పట్ల వెంకటేశ్వరరావు మాతృమూర్తి ఆనందపరవశులయ్యారు. ఈ సందర్భంగా సత్కారగ్రహీత మండా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. తాను న్నతనం నుం ఎన్నో కష్టాలు పడుతూ, అత్యంత పేదరికం అనుభవించి, న్న కూలీగా పనులు నిర్వహిం, అతి కష్టం అనుభవిస్తూ ప్రతి పనిలో తన లక్ష్యాన్ని మాత్రం మరచి పోలేదని, ఉన్నత శిఖరాలను చేరుకోవడమే అంతిమ లక్ష్యంగా ముందుకు సాగానని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి భువనగిరి దేవరపల్లి నాగేశ్వరరావు, భద్రాచలం బార్ ప్రెసిడెంట్ కోట దేవదానం, హైకోర్టు న్యాయవాది కృష్ణమాచారి, సీనియర్ న్యాయవాదులు కృష్ణ కుమార్, పీవీ.రమణరావు, బార్ అసోస యేషన్ సభ్యులు కొలిచిన నవీన్, ముత్యాల కిషోర్, గుడపర్తి నాగరాజు, కొడాలి శ్రీనివాస్, అక్తర్, సల్మాన్ రాజ్, రాము, కృష్ణకుమారి, అరుణశ్రీ, సంధ్య, అంజలి, సాధనపల్లి సతీష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో ముందంజలో బీఆర్ఎస్ ప్రచారం



రాజాపేట ప్రభాతవార్త:
బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం రాజాపేట మండల కేంద్రంలో ముందంజలో కొనసాగుతుంది. ఆదివారం ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని ఈ సందర్భంగా కోరారు. అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు గొంగిడి సునీతను గెలిపించు కోవాలన్నారు. రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంధిల భాస్కర్ గౌడ్, ఎర్రగోకుల రాజు, మోత్కుపల్లి ప్రవీణ్, సట్టు తిరుమలేశ, రేగు సిద్ధులు, ఎర్రగోకుల జస్వంత్, మాడిశెట్టి సత్యనారాయణ, బిల్ల శ్రీనివాసులు, మంచాల వీరేశం, చింతల దాసు, కాకళ్ళ ఉపేందర్, కోటయ్య, కనకయ్య, ఎర్రగోకుల సత్తయ్య, బిల్లకుదురు రాజు, ఉప్పలయ్య, చంద్రయ్య, ఆడెపు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రాముని తలుపులు, భద్రాచల ప్రజల మనుస్సులు తాకటం మీ వల్ల కాదు

భద్రాచలం ప్రభాతవార్త:
ఆదివారం భ ద్రాచల శాసన సభ్యులు పొదెం వీరయ్య నివాసంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ పాల్గొని, మాట్ా్లడారు. పదేండ్లు ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగిన కల్వకుంట్ల తారక రామారావు ఎట్టకేలకు భద్రాచల ప్రాంతానికి రాగలిగాడని, ప్రోగ్రాం షెడ్యూల్ ప్రకారం ఉదయం 11:30 గంటలకు భద్రాచలంకి రావాల్సిన ఆయన కరెక్టుగా ఆ టైంకి వస్తే ఎక్కడ రాముల వారి దర్శనం చేసుకోవాల్సి వస్తుందని, రామయ్య గుడి తలుపులు మూసే 1:00 గంట సమయానికి భద్రాచలానికి వచ్చాడని, అసలు రామయ్య దర్శనం అంటే కల్వకుంట్ల వారి కుటుంబానికి ఎందుకంత భయో అర్థం కావటం లేదని విమర్శించారు. ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయతీల విషయాన్ని గాలికి వదిలేసి, భద్రాచలం నియోజకవర్గానికి శాసనసభ్యుడిగా ఉన్న పొదెం వీరయ్య వ్యతిరేకిస్తున్న సరే, ఉన్న ఒక్క పంచాయతీని మూడు పంచాయతీలు చేస్తూ అసెంబ్లీ సాక్షిగా జీఓను ఆమోదింపజేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని, భద్రాచలానికి వచ్చి మూడు పంచాయితీల జీవోతో మీకు ఏమి సంబంధం లేనట్టుగా, ఎమ్మెల్సీ తాతా మధు రాసిచ్చినట్టుగా మాట్లాడి, భద్రాచల ప్రజలను మోసం చేసి ఓట్లు కొల్లగొట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. భద్రాచల డంపింగ్ యార్డ్ నిర్మాణానికి ఎమ్మెల్యే అడ్డుపడ్డారని అసత్యాలు మాట్లాడుతున్నారని, అసలు భద్రాచలంలో డంపింగ్ యార్డ్ ఎక్కడ ఉందో మంత్రి కేటీఆర్‌కి గాని, ఎమ్మెల్సీ తాతా మధుకు గాని తెలుసా అని ఎదేవా చేశారు. ఒక పక్క డంపింగ్ యార్డ్ పనులు జరుగుతూ ఉంటే, డంపింగ్ యార్డ్ పనులు ఎమ్మెల్యే అడ్డుకున్నాడని అనటం మీ అవివేకానికి నిదర్శనం అని అన్నారు. కల్వకుంట్ల వారి మాయ మాటలు భద్రాచలం ప్రజలు నమ్మటానికి సిద్ధంగా లేరటానికి ఆదివారం జరిగిన కేటీఆర్ రోడ్ షోనే నిదర్శనమని అన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు భోగాల శ్రీనివాసరెడ్డి, ఆడబాల వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు కొడాలి శ్రీనివాస్, ఎస్‌కే అజీమ్, మాగాపూర్ రాజు, చెంచు సుబ్బారావు, కొలపడి వరుణ్ పాల్గొన్నారు.

## కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం ఘనంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం అర్చకస్వామి అమరవాది గోపాలకృష్ణమాచార్యులు కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని రాబందుల పాలు చేయవద్దు

**మళ్లీ కేసిఆర్ సిఎం కావడం ఖాయం**
**ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ ఏర్పాటుకు కృషి**
**గుడిసె వాసులకు పక్కా ఇండ్లు నిర్మిస్తా**
**ములుగులో కాంగ్రెస్ పార్టీని బొంద పెడుదాం**
**బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ అభ్యర్థి నాగజ్యోతి**



*మంగపేట, నవంబర్ 19, (ప్రభాతవార్త) :* తెలంగాణ రాష్ట్రాన్ని రాబందుల పాలు చేయవద్దని బిఆర్ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగ జ్యోతి అన్నారు. ములుగు నియోజకవర్గం లోని మంగపేట మండలంలోని బోరు నర్సాపూర్, బుచ్చంపేట, అబ్బాయిగూడెం, బాలన్న గూడెం, తిమ్మంపేట, చేరుపల్లి, నీలాద్రిపేట, బోర్ నర్సాపూర్ తదితర గ్రామాల్లో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ సిఎం కేసిఆర్‌కు రాష్ట్ర ప్రజల మద్దతు సంపూర్ణంగా ఉందని, వచ్చే ఎన్నికల్లో 3 వ సారి గెలుపొంది ముఖ్యమంత్రి కావడం ఖాయమని తెలిపారు. సిఎం కేసిఆర్‌కు ములుగు జిల్లాపై ప్రత్యేక శ్రద్ధ ఉందని, ఏజెన్సీ ప్రజలు ఇబ్బంది పడొద్దని ఏటూరునాగారం మండలం, ఫైర్ స్టేషన్ మంజూరు చేసిందని, ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామాన్ని మండలంగా ప్రకటించాడని అన్నారు. నియోజకవర్గంలో గుడిసెలు, పెంకుటిల్లు ఉన్న పేదలకు పక్కా ఇండ్లు కట్టించాకనే నేను ఇల్లు కట్టుకుంటానని ఆమె తెలిపారు. తాను వ్యక్తిగతంగా ఆస్తులు పెంచుకునేందుకు రాలేదని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. ములుగు నియోజకవర్గ అభివృద్ధికి అడ్డంగా ఉన్న కాంగ్రెస్‌ను బొందపెట్టి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని తెలిపారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో చాలా మోసపోయి అరిగోసలు పడ్డామని, సిఎం కేసిఆర్ తోనే మన కష్టాలు తొలుగుతాయని పేర్కొన్నారు. ఇప్పటికే నియోజకవర్గానికి 5 వేలు ఇండ్లు మంజూరు, అదనంగా మరో 4 వేల ఇండ్లు మంజూరు చేయించి పేదలకు పక్కా ఇల్లు నిర్మిస్తానని తెలిపారు. కేసిఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో 93 లక్షల మంది తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబానికి కేసిఆర్ బీమాలో రూ. 5 లక్షలు చెల్లిస్తామని, రూ. 400 లకే గ్యాస్ సిలిండర్, సౌభాగ్యలక్ష్మీ పథకంలో మహిళలకు రూ. 3 వేలు, రైతు బంధు రూ. 16 వేలు, ఆసరా పెన్షన్ రూ. 5 వేలు, వికలాంగుల పెన్షన్ రూ. 6 వేలు చెల్లిస్తామని బడే నాగజ్యోతి వివరించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని నాగజ్యోతి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్, నాయకులు పోరిక పోమా నాయక్, మంగపేట మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, కో ఆప్షన్ సభ్యులు వలీయాబీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటర్ల పాత్ర కీలకం

మొదటి పేజి తరువాయి :




ఈ పోటీలను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రారంభించారు. ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ యువ ఓటర్లు తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల రోజున ఓటు హక్కు కలిగిన ఓటర్లను ఓటు చేసే విధంగా యువ ఓటర్లు చైతన్యవంతం చేయాలన్నారు. ఎన్నికలలో యువ ఓటర్లు అత్యధికంగా పాల్గొని సమాజానికి స్ఫూర్తిగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ డీఆర్‌డీఏ శ్రీనివాస్‌కుమార్, జీఎం ఇండస్ట్రీ హరిప్రసాద్, డీసీపీ జగదీష్, స్టోర్ అధికారి అశోక్, డీడబ్ల్యూఎంఎ పీడీ భద్రునాయక్, మైనార్టీ శాఖ అధికారి శ్రీనివాస్, డీసీవో నాగేశ్వరరావు, ట్రెజరర్ గుజ్జు రాజు, రెండు జిల్లాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ సమాచార స్లిప్‌లు బిఎల్‌ఓల ద్వారా ఓటర్లకు పంపిణీ

మొదటి పేజి తరువాయి :

భూపాలపల్లి(108) శాసనసభ నియోజకవర్గం పరిధిలో బూతన లెవల్ అధికారులు (బిఎల్ఓ) ద్వారా ఓటర్ సమాచార చీటీల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా ఆదివారం ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డులతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోని బీఎల్ఓలకు ఓటర్ సమాచార స్లిప్‌లు అందజేయడం జరుగుతున్నదని, పోలింగ్‌కు ముందుగానే ప్రతి ఓటరుకు సంబంధించిన పోల్ చీటీలు అందజేస్తామని తెలిపారు. ప్రతి పోల్ స్లిప్‌పై భారత ఎన్నికల సంఘం బార్‌కోడ్ ముద్రించి ఉంటుందన్నారు. దాన్ని స్కాన్ చేస్తే పోలింగ్ కేంద్రం పూర్తి వివరాలు ప్రత్యక్షం అవుతాయని తెలిపారు. భూపాలపల్లి నియోజక వర్గంలోని మొత్తం 317పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇప్పటి వరకు 2,73,633 స్లిప్పులకు గాను 1,55,426స్లిప్‌లు 56.8% పంపిణీ జరిగిందని, మిగిలి నవి రెండు, మూడు రోజుల్లో స్లిప్‌ల పంపిణీ చేసేలా ప్రణాళిక రూపొంది ంచినట్లు పేర్కొన్నారు. ఈ చీటీతో పాటు ఎన్నికల సంఘం సూచించిన 15రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకదాన్ని తీసుకుని ఓటర్లు ఈనెల 30న జరిగే పోలింగ్ కేంద్రానికి ఉదయం 7నుండి సాయంత్రం 4గంటల లోపు వెళ్లి తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు.



# ఎర్రబెల్లి సమక్షంలో
# బిఆర్ఎస్‌లో చేరికలు

*రాయపర్తి, నవంబర్ 19, (ప్రభాతవార్త)*



మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లకావత్ శ్రీను పార్టీ సీనియర్ నాయకులు లకావత్ హుస్సేన్, లకావత్ జితేందర్, సుమన్, చిన్న, కాంగ్రెస్ పార్టీ వీడి ఆదివారం పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారిలో సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు.

# ఈ నెల 23,24తేదీలలో హోం ఓటింగ్

*మహబూబాబాద్, నవంబర్19, (ప్రభాతవార్త)*



అసెంబ్లీ పోలింగ్‌లో భాగంగా నెల 23,24తేదీలలో హోం ఓటింగ్ చేపడుతున్నట్లు మహబూబాబాద్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అలివేలు ఆదివారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో 12మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నందున నియోజకవర్గంలో 30రూట్‌లను గుర్తించిన 471మంది హోమ్ ఓటర్ల నివేదికను సంబందిత పార్టీ ప్రతినిధులకు అందజేస్తూ హోమ్ ఓటింగ్ చేపడుతున్నామని ఓటర్లు అందుబాటులో ఉండాలన్నారు. హోమ్ ఓటింగ్‌కు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసినందున ఓటర్లు ఈ అవకాశాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఎస్పి టి.సత్యనారాయణ, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నాటి హెడ్ క్వార్టర్
# నేడు అమరవీరుల జిల్లా కాదా?

**-మాజీ సైనికుడు సారంగపాణి ముదిరాజ్ ఆవేదన**

*పరకాల, నవంబర్ 19, (ప్రభాతవార్త)*

స్వతంత్రానికి ముందు ఉద్యమించి అమరులైన యోధుల గడ్డ పరకాల అని,అప్పుడు పరకాల తాలూకా హెడ్ క్వార్టర్‌గా ఉందని మాజీ సైనికుడు జంగేటి సారంగపాణి ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆ సమయంలో ఇక్కడ పలు కార్యాలయాలు నెలకొని ఉండేవని అన్నారు.పరకాల హెడ్ క్వార్టర్‌గా ఉన్నప్పుడు పరకాల రేగొండ చిట్యాల మొగుళ్లపల్లి భూపాలపల్లి శాయంపేట మండలాలు కలిగి ఉండన్నారు.పరకాలను అమరవీరుల జిల్లాగా ప్రకటించాలని పరకాల ప్రజలు కుల సంఘాలు వ్యాపారస్తులు ఉద్యోగులు న్యాయవాదులు ప్రతిపక్ష పార్టీ నాయకులు నిరాహార దీక్ష చేసిన స్థానిక నాయకులైన మాజీ స్పీకర్ మధుసూధన్ చారి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి, పది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న చల్లా ధర్మారెడ్డి పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.పరకాల ప్రాంతంలో జన్మించి పరకాలను పట్టించుకోని అధికార పార్టీ నాయకులను ప్రజలు ఎందుకు సమర్థించాలని ప్రశ్నించారు.

# రైతులకు ఇబ్బందులు రానివ్వద్దు

మొదటి పేజి తరువాయి :



శనివారం ఐడిఒసిలో పిఎసిఎస్,ఐకెపి, మెప్మా, జీసిసి నిర్వహకుల శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు, సదుపాయాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు జరిగిన వెంటనే రైతులకు డబ్బులు అందేలా ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో ఎక్కడా రైతులకు ఇబ్బందులు జరుగకుండా నిర్వహకులు చర్యలు తీసు కోవాలని, టార్పలిన్‌లు, ఇతర పరికరాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షీద్, పౌరసరఫరాల శాఖ అధికారి రవీందర్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ సమ్మయ్య, ఐకెపి నుండి డిపిఎం నళిని, మెప్మా నుండి కోఆర్డినేటర్ విజయలక్ష్మి, పాక్స్ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పరకాలకు రేవంత్ రెడ్డి రాక

*పరకాల, నవంబర్ 19,(ప్రభాతవార్త)*

పరకాల అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం పరకాలకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రానున్నారు.పరకాల పట్టణంలోని దామెర చెరువు మైదానంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నియోజకవర్గ కట్కూరి దేవేందర్ రెడ్డి, అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో సభ ప్రారంభం కానుందని పరకాల



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి వెల్లడించారు. పూర్తి ఏర్పాట్లు చేస్తున్నామని సభకు సుమారు 30 నుంచి 50 వేల మంది ప్రజలు తరలిరానున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముఖ్య నేతలు సభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# హుజూర్‌నగర్‌లో దోమల బెడద

### విజృంభిస్తున్న టైఫాయిడ్, మలేరియా, డెంగ్యు, వైరల్ జ్వరాలు

### దోమల మందు పిచికారీ ఫాగింగ్ చేయాలని కోరుతున్న ప్రజలు

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 19 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్ట ణంలో గత కొంతకాలంగా విపరీతమైన దోమల బెడదతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ దోమల వల్ల ప్రజలకు టైఫాయిడ్, మలే రియా, డెంగ్యు, వైరల్ జ్వరాలు వ్యాపిసూ్త ఆస్పత్రులపాలు అవుతున్నారు. గత కొంతకాలంగా హుజూర్‌నగర్‌లో మున్సిపాలిట అధికారులు దోమల నివారణ చర్యలు చేపట్టకపోవడంతో దోమలు ఎక్కువై ప్రజలు నానా ఇబ ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల పట్టపగలే దోమలు కుడుతుండటంతో ప్రజలు రోగా ల బారిన పడుతున్న పరిస్థితి ఉంది. మున్సిపాల్టీ అధికారులు కేవలం చెత్త సేకరణతోనే సరిపెడుతూ మురికి కాలువలు శుభ్రం చేయకపోవడం, దోమల నివారణకై చర్యలు తీసుకోకపోవడం, పారిశుద్ధ్య పనులు కేవలం ప్రధాన వీధులకే పరిమితం అవడంతో పట్టణానికి దూరంగా ఉన్న ఆవాస ప్రాంతాలు మురికిమయంగా మారి దోమలు పెరిగి ప్రజలు ఇబ ్బందులు పడుతున్నారు. ప్రజలకు వైద్యం అందించాల్సి న ఆరోగ్యశాఖ కార్యకర్తలు, సిబ్బంది, ప్రజలకు పారిశుద్ధ్య అవగాహన కార్యక్రమాలు చేపట్టకపోవడం వా ్యధులు ప్రబలడానికి మరో కారణంగా మారాయి. హుజూర్‌నగర్ పట్టణంలోని పోలీస్‌సే ్టషన్, సు ందరయ్యనగర్, ముదిరాజ్ బజార్, శివాలయం వీధి, గోవిందపురంకాలనీ, అంబేద్కర్‌కాలనీ, టీచర్స్ కాలనీ, సీతారాంనగర్, దీక్షిత్‌నగర్, కాల్వకట్ట బజా ర్‌లలో పారిశుద్ధ్యం సమస్యల వల్ల దోమలు విపరీతంగా పెరిగి స్థానికులు దోమల వల్ల వచ్చే వ్యాధుల బారిన పడుతూ హుజూర్‌నగర్, కోదాడ, ఖమ్మం ఆస్పత్రుల్లో వైద్య చికిత్స లు పొందుతున్న సంఘటనలు పెరిగాయి. అధికారులు ఇప్పటికైనా దోమల నివారణకై చర్యలు చేపట్టి ప్రజలను వా ్యధుల బారి నుండి కాపాడాలని పలువురు కోరుతున్నారు.




## పిహెచ్‌డి పొందిన రామిశెట్టి శ్రీనివాస్‌కు చిరు సన్మానం



హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 19 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన రామిశెట్టి శ్రీనివాస్ కాకతీయ యూనివర్సిటి ద్వారా అర్థశాస్త్ర విభాగంలో ఆగ్రో- ఎకనామిక్ కండిషన్ ్స ఆఫ్ ట్రైబల్ ్స ఇన్ తెలంగాణ స్టేట్ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు యానాది అండ్ ఎరుకుల కమ్యూనిటీస్ అనే అంశంలో పిహెచ్‌డి పట్టా పొందినందుకు అభినందించి హుజూర్‌నగర్‌లో ఆదివారం శాలువా పూలమాలలతో చిరుసన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మిత్రులు మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టిన తమ స్నేహితుడు ఉన్నతమైన చదువు చదివి పిహెచ్‌డి సాధించడం పట్ల మిత్రులు చాలా గర్వపడుతూ సంతోషిస్తున్నామన్నారు. కాంట్రాక్ట్ అధ్యాపకుడిగా పని చేస్తూ 2012 సంవత్స రంలో ఉమ్మడి రాష్ట్రంలో సెట్ క్వాలిఫై అయిన మా మిత్రుడు శ్రీనివాస్‌ను ప్రభుత్వం డిగ్రీ అధ్యాపకుడిగా రెగ్యులర్ చేయడం కూడా అభినందనీయమన్నారు. ప్రస్తుతం శ్రీనివాస్ కల్వకుర్తి మోడల్ డిగ్రీ కళాశాలలో ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తూ మిత్రులందరికీ మార్గదర ్శకంగా ఉంటూ ఎవరికైనా ఇబ్బందులు ఉంటే ఆర్థిక సహాయం కూడా చేస్తుంటాడన్నారు. ఈ కార ్య క్రమంలో మిత్రులు సతీష్, బాలరాజు,ముర ళి, సులువ శ్రీను, సులువ చందు, బొల్లం వెంకటేశ్వర్లు, రవి, నాగేశ్వరరావు, వెంకీ, శివ, సంపత్, కృష్ణ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## విద్యా వైద్యరంగంలో లయన్స్‌క్లబ్ సేవలు

నేరేడుచర్లటౌన్ నవంబర్ 19 ప్రభాతవార్త

నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మధుమేహ వా ్యధి నిర్ధారణ శిబిరాన్ని ప్రముఖ వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్ అరుణ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, డి స్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, జోన్ చైర్మన్ ఎడవెల్లి సత్యనారాయణరెడ్డిలు మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ సేవ చేయడమే మార్గంగా పని చేస్తుందని పేద ప్రజలకు నేత్ర, మధుమేహ శిబిరాలు నిర్వహించి సమాజానికి దగ్గరంగా ఉండి సేవలు అందిస్తుందని తెలిపారు. ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధారణ శిబిరం ప్రజలకు ఎంతో అవసరమైనదిగా భావించి నిర్వహించామన్నారు. ఈ శిబిరం 130 మందికి ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వా మి, ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణరెడ్డి, క్లబ్ మెంబర్స్ రంగారెడ్డి, లక్ష్మారెడ్డి, వల్లంచెట్ల రమేష్‌బాబు, వెంకన్న,



ఉపాధ్యాయులు గోప లక్ష్మయ్య, శంకర్, వీర్య, కె.శ్రీనివాసరెడ్డిలు పాల్గొనగా ఈ పరీక్షలను విజయ ల్యాబ్ డైరెక్టర్ రవి, పవన్, సైదులు, వెంకన్న సహకారంతో చేశారు.

## సాంప్రదాయసిద్ధంగా కార్తీక వన భోజన మహోత్సవం



నేరేడుచర్లటౌన్ నవంబర్ 19 ప్రభాతవార్త

నేరేడుచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో వన భోజన మహోత్స వాన్ని అత్యంత సాంప్రదాయ సిద్ధంగా జరుపుకున్నారు. ప్రముఖ న్యాయవాది సుంకర క్రాంతికుమార్ అధ్యక్షతన జ్యోతి ప్రజ్వలన చేసి ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ఉత్సా హంగా నృత్యాలు చేసి సందడిగా కార్తీక వనభోజన మహోత్స వాన్ని నిర్వహించారు. నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకీడు మండలాల్లో కమ్మ కులస్తులు వందలాదిగా తరలి వచ్చారు. ఈ వన భోజన మహోత్స వంలో ప్రముఖ వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్, ఐజెయు జాతీయ కౌన్సి ల్ సభ్యుడు చలసాని శ్రీనివాసరావు, చలసాని ఫౌండేషన్ చైర్మన్ చలసాని రాజీవ్, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, చావా వీరభద్రరావు, డాక్టర్ బెనర్జీ, కొణిజేటి జ్యోతిబాబు, డాక్టర్ భరద్వాజ్, అల్లు శేఖర్, అల్లు నాగభూషణం, వల్లంశెట్ల వెంకటరావు, న్యాయవాది సుంకర ప్రదీప్తి, నిమ్మగడ్డ అన్నపూర్ణ, సులోచన, రమణమ్మ, నాగవేణి, వాణి శ్రీరామమూర్తి, నాగండ్ల వెంకటేశ్వరరావు, నిమ్మగడ్డ సుబ్బారావు, చెరుకుమల్లి కిశోర్, రవి చెరుకూరి, యరవ సురేష్, పి.శ్రీనివాస్, పోలవరపు చిట్టిబాబు, కుంకు మోహన్, లచ్చయ్య, వల్లభనేని మాధవరావు, శ్రీను, యార్సి ంగ్ నారాయణ, మాల్యాద్రి, పాతూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా కార్తీక దీపోత్సవం

మేళ్ళచెరువు నవంబర్ 19 ప్రభాతవార్త


స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం స్వామివారి జన్మ నక్షత్రమైన శ్రవణ నక్షత్రం సందర్భంగా కార్తీక మాసోత్స వాల కార్యక్రమాలలో భాగంగా కార్తీక దీపోత్స వం కన్నుల పండువగా జరిగింది. స్థానికంగా ఉన్న అన్ని దేవాలయాల్లో ఆకాశ దీపోత్స వములు, కార్ ్తక దీపారాధనలు, కార్తీక అభిషేకములు, అర్చనలు, పూజలు, గుడిసేవలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సురేంద్రశర ్మ, సాధు సుధా కర్‌శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సం ఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

### గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలి

మోటకొండూర్,నవంబర్ 19, ప్రభాతవార్త:

మోటకొండూర్ శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఆలేరు బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ ఇంటింటికి వెళ్లి ఓటు అభ్యర్థించారు. అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, ఎంపీటీసీ పన్నాల అంజిరెడ్డి, ఎగ్గిడి కృష్ణ, సిరబోయిన నర్సి ంగ్ యాదవ్, బొట్ల నరసింహ, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి.బురాన్, గంధమల్ల మధు, బొట్ల ప్రశాంత్, నల్ల జహంగీర్, బుచ్చిరెడ్డి బొబ్బల చంద్రరెడ్డి, అనంతుల మోహన్ రెడ్డి, బిక్షపతి, బొట్ల కృష్ణ, కొండమడుగు వీరనర్స య్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

### -యాదగిరిగుట్ట రూరల్ సీఐ సురేందర్ రెడ్డి

రాజాపేట ప్రభాతవార్త:

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా జరుపుకోవాలని యాదగిరిగుట్ట రూరల్ సీఐ సురేందర్ రెడ్డి అన్నారు. శనివారం రాజాపేట మండలం సమస్యాత్మక గ్రామమైన రఘునాధపురం ఫ్లాగ్ మార్చ్ పోలీసు సిపిపిఎఫ్ జవాన్లతో కలిసి నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో ప్రధాన వీధుల గుండా ఫ్లాగ్ మార్చ్ కొనసాగించి ఓటర్లకు మనోధైర్యాన్ని నింపారు. రాజాపేట ఎస్ఐ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.




## గాధరి కిషోర్ గెలుపును కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం

అడ్డగూడూరు ప్రభాతవార్త :

మండలంలోని చౌళ్ళరామారం గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాధరి కిషోర్‌కుమార్ గెలుపును ఆకాంక్షిస్తూ ఆదివారం ఎంపీపీ దర్శనాల అంజయ్య బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి రెండో విడత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్‌ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారం గ్రామశాఖ అధ్యక్షుడు తోట కృష్ణారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ పోగుల నర్సి రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు మెట్టు భాస్కర్‌రెడ్డి, ననుబోతు మల్లేష్, తోట భాస్కర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సతీమణి గాదరి కమల విస్తృత ప్రచారం



జాజిరెడ్డిగూడెం 19 ప్రభాతవార్త

ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను ఎమ్మెల్యేగా మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి గాదరి కమల జాజిరెడ్డిగూడెం మండలంలో ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. అర్వపల్లిలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెట్టి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఎమ్మెల్యేగా గాదరి కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం కెసిఆర్ వల్ల తెలంగాణ రాష్ట్రం ఎంతగానో అభివృద్ది సాధించిందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి మరింత జరగాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను మూడోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగందర్‌రావు, ఎంపిపి మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, మాజీ ఎంపిపి దావుల మనీష, సర్పంచ్‌లు బైరబోయిన సునిత రామలింగయ్య, కుంభం ఉషారాణి నాగరాజు, ఎంపిటిసి కనుకు పద్మ శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధికే పట్టం కట్టండి : గాదరి కిషోర్‌కుమార్

శాలిగౌరారం 19 ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ ఆదివారం నాడు అడ్లూర్, జాలబావి, తిరుమలాయిగూడెంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 సంవత్సరాలలో కాంగ్రెస్ చేయలేని అభివృద్ధి 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు. మరోసారి శాలిగౌరారం నుండి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే మండలంలో ఉన్న ప్రతి ప్రాజెక్టుకు 10 కోట్లు మంజూరు చేయిస్తానని, అదేవిధంగా శాలిగౌరారం నుండి బైరవునిబండ వరకు డబుల్ లైన్ రోడ్డు వేయిస్తానని తెలిపారు. మిగిలి ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పూర్తి చేస్తానని అన్నారు. తిరుమలాయిగూడెంలో ఊరు మధ్యలో ఉన్న కాలువను ఆధునీకరిస్తానని, 24 గంటల కరెంట్ రైతులకు ఇస్తుంటే కాంగ్రెస్ వాళ్ళు మూడు గంటల కరెంట్ ఇస్తామంటున్నారని దీనిని బట్టి వాళ్లకి విషయ పరిజ్ఞానం ఎంత ఉందో ఆలోచించి ఓటు వేయండి అభివృద్ధికి పట్టం కట్టండని తెలిపారు. మూడోసారి కెసిఆర్‌ని ముఖ్యమంత్రిగా, నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చాడ కిషన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్న, జడ్పిటిసి, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం



జాజిరెడ్డిగూడెం 19 ప్రభాతవార్త

ఈ నెల 30న జరగబోయే శాసనసభ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బిఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ ఆధ్వర్యంలో ఆదివారం జాజిరెడ్డిగూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల సోమిరెడ్డి, గ్రామ సర్పంచ్ కుంభం ఉషారాణి నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు పున్న హరి ప్రసాద్, కోటమర్తి మల్లయ్య, కుంభం నాగరాజు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ వరల్డ్ కప్‌కొట్టాలని ప్రత్యేక పూజలు



తిరుమలగిరి సాగర్, నవంబరు 19, ప్రభాతవార్త:

ఆదివారం జరిగే వన్‌డే ప్రపంచ కప్ క్రికెట్ మ్యాచ్‌లో భారత్- ఆస్ట్రేలియా జట్టు మధ్య జరిగే పోరులో భారత్ విజయభేరి మోగించి భారీ లక్ష్యం చేదనతో గెలవాలని తిరుమలగిరి సాగర్ మండలంలోని యల్లాపురంతండా శ్రీ అంజనేయస్వామి అలయంలో అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారత్ మ్యాచ్ గెలవాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో యువకులు సర్మన్, మంగ్లా, దత్తు, దానియేలు, నాగేశ్వరరావు, రాజా, ముని, సురేష్ తదితరులు ఉన్నారు.

## నల్లగొండ జిల్లా టిపిసిసి కోఆర్డినేటర్‌గా సిరాజ్‌ఖాన్



కొండమల్లేపల్లి 19 ప్రభాతవార్త

దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు యం.ఏ.సిరాజ్‌ఖాన్‌ను నల్గొండ జిల్లా టిపిసిసి కోఆర్డినేటర్‌గా టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నియమించారు. తన నియమానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు, నియోజకవర్గ నాయకులకు, మండల నాయకులకు సిరాజ్‌ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అధికారం కోసం అడ్డదారుల్లో వచ్చే కాంగ్రెస్‌ను నమ్మొద్దు

రాంచందర్ నాయక్

త్రిపురారం,19నవంబర్,ప్రభాతవార్త:

సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న బిఆర్ఎస్‌ను ప్రజలు ఆశీర్వదించి , అండగా నిలవాలని ట్రైకార్ చైర్మన్,నియోజకవర్గ పార్టీ ఎన్నికల ఇన్చార్జ్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బెజ్జికల్ గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్‌కుమార్‌కు మద్దతుగా నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అధికారంకోసం అర్రులు చాస్తూ అడ్డదారుల్లో ప్రజలను మభ్యపెట్టే కాంగ్రెస్ పార్టీని నమ్మవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సాధం సంపత్ కుమార్, ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నరేందర్, నాయకులు బండారు ప్రసాద్,బాల్తి శ్రీనివాస్,నాగరాజు ,వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు. అదేవిదంగా మండలంలోదుగ్గేపల్లి గ్రామంలో నిర్వహించిన ఇంటింటి కార్యక్రమంలో బిఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్‌కుమార్ సతీమణి నోముల భవాని పార్టీ మహిళా విభాగం నాయకులు మాద ధనలక్ష్మి, కవిత, జ్యోతి, వనజ తదితరులుతో పాటు ఇంటింటి ప్రచారం నిర్వహించి, ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు.





## బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ అధిక మెజార్టీతో గెలిపించండి

వైస్ ఎంపిపి మట్టపల్లి శ్రీశైలం



తుంగతుర్తి, నవంబర్ 19 ప్రభాతవార్త:

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ హ్యాట్రిక్ విజయం ఖాయమని వైస్ ఎంపిపి మట్టపల్లి శ్రీశైలం అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో బిఆర్ఎస్ అభివృద్ధికి ఆకర్షితులై వైస్ ఎంపిపి ఆధ్వర్యంలో జటంగి వీరయ్య, వేణు చేరడం జరిగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి బిఆర్ఎస్ మెనిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయన్నారు. మండలంతో పాటు మన గ్రామం మరింత అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే అభ ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌కు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని వివరించి బిఆర్ఎస్ మెనిఫెస్టో కరపత్రాలను ఓటర్లకు అందించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెంతబోయిన సింహద్రి, కసర్ల ఉప్పలయ్య, మల్లేపాక శ్రీను, మల్లేపాక కర్ణాకర్, యూత్ ప్రధాన కార్యదర్శి మల్లేపాక చంటి, వగలగని సాగర్, పాండవుల మహేష్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక



తుంగతుర్తి, నవంబర్ 19 ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు, మాజీమంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కటకం వెంకటేశ్వర్లు, బత్తుల జలేందర్‌గౌడ్, వీరబోయిన రాములుయాదవ్, కటకం సూరయ్య, చర్లపల్లి మల్లమ్మ, సాయిలు, బొంకూరి రంజిత్, దిలీప్, ఉపేందర్, సంతోష్, పుల్లయ్యలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేల్‌ను గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొనకొండ రమేష్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు యువతే సగం బలం

**-పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**
**-చల్లాకు పలు కుల సంఘాల మద్దతు**

*పరకాల, నవంబర్ 19, ప్రభాతవార్త*

భారత రాష్ట్ర సమితి పార్టీకి యువతే సగం బలమని,అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని,పరకాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సూచించారు. రాయపర్తి గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్‌కు చెందిన సభ్యులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సంద ర్భంగా వారికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఒక క్రమ శిక్షణ కలిగిన పార్టీ అని, పార్టీ కోసం పనిచేసే వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుంద న్నారు.ప్రత్యేక తెలంగాణ పోరాటంలో కీలకపాత్ర వహించిన యువత నేడు బంగారు తెలంగాణ రూపకల్పనలో ప్రధాన భూమిక పోషిస్తున్నారని అన్నారు.దేశానికి వెన్నెముకైనా యువత రాజకీయాల్లో కీలకపాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు.తమ భవిష్యత్తును నిర్ణయించే ప్రభుత్వాలను ఎన్నుకోవడంలో



యువత ఆలోచించి ఓటు వేయాలని కోరారు. తెలంగాణ ప్రగతి సాధనకు సీఎం కేసీఆర్ నాయకత్వంలో యువజన సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంతో పాటు,టీ హబ్ ద్వారా యువ పారిశ్రామిక వేత్తలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలిపారు.పరకాల నియోజక వర్గంలో ప్రభుత్వ ఉద్యోగాలకు హాజరయ్యే అభ్యర్థుల కోసన ఉచిత శిక్షణ శిబి రాలు నిర్వహించామని గుర్తు చేశారు.ఎన్నికల అనంతరం 5 సంవత్సరాల పాటు ఉచిత శిక్షణ కేంద్రాలు సైతం నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు. కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమం మరింత ముందుకు వెళ్లాలంటే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపు నిచ్చారు. పార్టీలో చేరిన యువకు లందరికీ సముచిత స్థానం కల్పిసామని హామీనిచ్చారు.

**రజక సంఘం బిఆర్ఎస్ పార్టీకే మద్దతు..**

పరకాల నియోజక వర్గంలోని నడికూడ మండలంలోని రాయపర్తి గ్రామానికి చెందిన తిప్పర్తి రఘుపతి రెడ్డి, చెలుళ్ల బుచ్చి రెడ్డి(ఉప సర్పంచ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు), రాయపర్తి గ్రామానికి చెందిన రజక సంఘం నాయకులు బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ పరకాల బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాటలు తప్ప చేతల ప్రభుత్వం కాదని,60 ఏండ్ల పాలనలో చేసింది ఏమి లేదని అన్నారు. కుల వృత్తులను ప్రోత్స హించిన నాయకుడు కేసీఆర్‌ను తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సామాజిక వర్గం ఎదగాలని కోరుకునే నేత కేసీఆర్ రని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో బిఆర్ఎస్ హైట్రిక్ విజయం ఖాయం

*చెన్నారావుపేట, నవంబర్ 19, ప్రభాతవార్త*

అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మరోసారి గెలుపొంది హైట్రిక్ విజయం సాధించడం ఖాయమని నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలో రెండో విడుత ఎన్నికల ప్రచారం ఆదివారం చేపట్టారు. ముందుగా జల్లి గ్రామం నుండి మొదలైన ప్రచారం మాధవనగర్‌కాలనీ, ఎల్లాయి గూడెం, పదహారు చింతల్‌తండా, చెరువు కొమ్ము తండా, బొడమాణిక్య తండా, శంకరంతండా, బాపు నగర్, కందిగడ్డతండా, తోపనగడ్డతండా, లింగగిరి గ్రామాల్లో కొనసాగింది. ముందుగా జల్లి గ్రామంలో ఎమ్మెల్యే పెద్దికి ఘన స్వాగతం



పలికారు. మాజీ ఎంపిపిలు, కేతిడి వీరారెడ్డి, జక్క అశోక్‌ల ఆధ్వర్యంలో ప్రచారం కోలాహలంగా కొన సాగింది. బతుకమ్మలు, బోనాలతో తరళి వచ్చారు. ప్రధాన కూడలిలో ఎమ్మెల్యే పెద్ది ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వాల కంటే బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే రాష్ట్రం ఎంతో ప్రగతి సాధించిందన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు అందు తున్నాయన్నారు. రాష్ట్రానికి నమ్మకం కేసిఆర్ అని నర్సంపేటకు నమ్మకం తాను అన్నారు. ప్రజల నమ్మ కాన్ని తాను ఎప్పటికి మరిచిపోనన్నారు. ఇదే నమ్మకంతో మరింత అభివృద్ధిని దిస్తార న్నారు.



**కాంగ్రెసు నేతలు ఓట్లు తప్ప అభివృద్ధిని పట్టించుకోరు....**

కాంగ్రెస్ నేతలకు ఎన్నికలు రాగానే ఎన్నికలప్పుడు ఓట్ల కోసం వస్తారు తప్పా అభివృద్ధిని మాత్రం పట్టించు కోరని ఎమ్మెల్యే ఘాటుగా విమ ర్శించారు. నియోజక వర్గంలో చెన్నారా వుపేట మండలానికి అధిక ప్రాధా న్యత ఇచ్చా రన్నారు. ముఖ్యంగా జల్లి గ్రామానికి కోటి రూపా యలు నిధులు ఇచ్చానన్నారు. కొంత మంది చిల్లర వ్యక్తులు అభివృద్ధిని అడ్డుకున్నారన్నారు. అయిన ప్పటికి మిగతా పనులు పూర్తి చేశానన్నారు. కాగా ఈ మండలానికి చెందిన మాజీ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. కేవలం టూరిస్టులుగా వచ్చి వెళుతారు తప్పా అభివృద్ధిని మాత్రం పట్టించుకోరన్నారు. తనకు ముఖ్యమంత్రి కేసిఆర్ అండదండలు ఎల్లప్పుడు ఉంటాయని ఇదే నమ్మకంతో ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. కాగా వచ్చే బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు నెరవేర్చి ప్రజల నుణం తీర్చుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, జడ్పిటిసి పత్తినాయక్, బుర్రి తిరుపతి, బాల్నె వెంకన్న, ఎండి. రపి, తూటి శ్రీనివాస్, సత్య నారాయణరెడ్డి, ప్రదీప్‌కుమార్, రవి, మల్లయ్య, కుమారస్వామి, బుద్దనాయక్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుంకుమేశ్వరాలయంలో మహా అన్నదానం

**పరకాల, నవంబర్ 19,ప్రభాతవార్త**

పరకాల పట్టణంలో ప్రసిద్ధ శ్రీ కుంకుమేశ్వర దేవస్థానంలో కార్తీక మసోత్స వ పూర్వక వజ్రగధిత పాశుపత మహా రుద్ర యాగ సహిత ఆకాశ దీపోత్స వ మహా అన్నదాన మహోత్స వాలు బ్రహ్మ శ్రీ కొమాళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ ఆచార్యత్వమున గత 5 రోజులుగా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలిపారు.నిత్య అన్నదాన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం శివారపు భవాని రాజు దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమము నిర్వహించారు. అల్పాహార కార్యక్రమా దాత ఆకినపల్లి భవాని విద్యాసాగర్ దంపతులు స్వామి వారి దర్శనముకు వచ్చిన భక్తులకు అందింజేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ, ఆలయ కార్యనిర్వాహణాధికారి వెంకటయ్య భక్తులు పాల్గొన్నారు.



# ప్రపంచ బాలల వేధింపుల నివారణ దినోత్సవం పై అవగాహన కార్యక్రమం

*నర్సంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణంలోని విజ్‌డమ్ పాఠశా లలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ సహకారంతో స్వయం కృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో ప్రపంచ బాలల వేధిం పుల దినోత్సవం, నవంబర్ 19 సందర్భంగా హాస్టల్ బాలికలకు అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ హాస్టల్ బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆడపిల్లల పైన జరిగే లైంగిక,ఇతర వేధింపులను సమాజంలోని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించి నివారణ కొరకు పాటుపడాలని పిలుపునిచ్చారు.ఆడపిల్లలు ధైర్యంగా సమస్యలను ఎదిరించే స్థాయికి ఎదగాలని తెలిపారు. సమాజంలో ఎక్కువగా ఆడపిల్లల,మహిళల పైననే లైంగిక,ఇతర వేధింపులు జరుగుచున్నవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లలపైన లైంగిక వేధింపులకు పాల్పడే వారికి ఫోక్సో చట్టం ప్రకారం నాన్ బైలాబుల్ కేసులు ఉంటాయని హెచ్చరించారు.ఆడపిల్లలు వేధింపుల లాంటి సమస్యలకు గురి అయినప్పుడు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మరియు పోలీస్ 100 టోల్ ఫ్రీ నంబర్స్‌కి ఉచిత కాల్ ద్వారా సమాచారం అందించి సహాయం తీసుకొని రక్షణ పొందవచ్చునని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రిన్సిపాల్ సయ్యద్ జావిద్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ఉపాధ్యాయ సిబ్బంది మరియు హాస్టల్ బాలికలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హయంలో అభివృద్ధి

*పరకాల, నవంబర్ 19, ప్రభాతవార్త*



ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని టిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి అన్నారు.ఆదివారం ఆత్మకూర్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ మహిళలు జ్యోతికి మంగళహార తులతో ఘన స్వాగతం పలికారు.ఆత్మకూర్‌లో ఆమె బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయమాని తెలిపారు.ఇంటింటా తిరుగుతూ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ఆశీర్వదించాలని,భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు.బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి..అమలు చేసిన సంక్షేమ పథకాలే ఎన్నికల అస్త్రాలని గుర్తు చేశారు.కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఒంటరి మహిళ, వితంతు పింఛన్లు ఇలా చెప్పుకుంటే పోతే అనేక సంక్షమ పథకాలతో ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరస్తున్నామన్నారు. బిఆర్ఎస్ అధ్యక్షులు కేసిఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో తెలంగాణ భవితకు సోపానమన్నారు. కాంగ్రెస్ నాయకుల మాటమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రాష్ట్రం అంధకారం అవుతుందన్నారు. పరకాల గడ్డపై బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిసుందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి ఓటరు స్లిప్పులు పంపిణీచేయాలి

*బచ్చన్నపేట, నవంబరు 19 ప్రభాతవార్త :*



మండలంలోని అన్ని గ్రామాల్లో బూత్‌లెవల్ అధికారులు ప్రతీ ఇంటికి వెళ్లి ఓటరు స్లిప్పులను పంపిణీ చేయడం పూర్తి చేయాలని బచ్చన్నపేట తహ సీల్దార్ విశాలాక్షి సూచించారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను పుర స్క రించుకుని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతీ ఒక్క ఓటరుకు స్లిప్ అందచేయాలన్నారు. రేపటికల్లా పంపిణీ పూర్తి చేయాలన్నారు. ప్రతీ బీఎల్‌వో ఎన్నికలు ముగిసే వరకు విధులు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రెవెన్యూ సిబ్బంది, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి అప్రమత్తతతో విధులు నిర్వహించాలి

## కేంద్ర ఎన్నికల సంఘ స్పెషల్ జనరల్ అబ్జర్వర్ అజయ్ వినాయక్



**భువనగిరి ప్రభాతవార్త :** ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సాఫీగా జరిగేలా పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ జనరల్ అబ్జర్వర్ అజయ్ వి.నాయక్, కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ పోలీసు అబ్జర్వర్ దీపక్ మిశ్రా సూచించారు. కేంద్ర ఎన్నికల స్పెషల్ అబ్జర్వర్లు ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జనరల్ అబ్జర్వర్ సిఎన్.మహేశ్వరన్, పోలీసు అబ్జర్వర్ విపుల్ కుమార్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే, డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేష్ చంద్ర, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, ఆలేరు రిటర్నింగ్ అధికారి జి.వీరారెడ్డి, భువనగిరి రిటర్నింగ్ అధికారి పి.అమరేందర్, అడిషనల్ డిప్యూటీ పోలీసు కమీషనర్ రవికుమార్‌లతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చూడాలని, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు కట్టుదిట్టమైన ఏర్పాట్లతో విధులు నిర్వహించాలని, వెబ్కాస్టింగ్ పరిశీలించాలని, మైక్రో అబ్జర్వర్స్ ద్వారా పోలింగ్ ప్రక్రియను పరిశీలించాలని, పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ప్రతి ఒక్కరూ, ఓటు వినియోగించుకునేలా, హోమ్ ఓటింగ్ కార్యక్రమంలో ఓటింగ్ గోప్యతను కాపాడాలని, సి-విజిల్ యాప్ ద్వారా నిబంధనల ఉల్లంఘనలపై ప్రజలు ఫిర్యాదులు చేసేలా, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా క్షేత్రస్థాయిలో స్వీప్ ప్రచార కార్యక్రమాలు విస్తృతం చేయాలని తెలియజేస్తూ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు సలహాలు, సూచనలు అందజేశారు. జిల్లా కలెక్టర్ హనమంతు కే.జెండగే జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లపై చేపట్టిన చర్యలను పవర్ పాయింట్ ప్రైజేంటేషన్ ద్వారా వివరించారు. ఎన్నికల నిర్వహణలో భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలలో చేపట్టిన రూట్లు, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటర్ల సంఖ్య, స్వీప్ ప్రచార కార్యక్రమాలు, ఎపిక్ కార్డుల పంపినీ, ఓటరు స్లిప్పుల పంపిణీ, దివ్యాంగులు, 80 వయస్సు పైబడిన వారికి హోమ్ ఓటింగ్ కోసం చేపట్టిన ఏర్పాట్లు, అత్యవసర విభాగాల సిబ్బందికి 12-డి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వివరాలు, ఇప్పటివరకు సీజ్ చేసిన మద్యం, నగదు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లలో ఏర్పాట్లు, భువనగిరి అరోరా కాలేజీలో కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లపై, ఇవిఎం యంత్రాల ర్యాండమైజేషన్, పోలింగ్ సిబ్బంది వివరాలను, ఎన్నికల నిబంధనలను పాటించేలా ఫ్లయింగ్ స్క్వాడ్ వీడియో సర్వైలెన్స్, వీడియో వీవింగ్ టీములు నిర్వహిస్తున్న పనులను వివరించారు. డిప్యూటీ పోలీసు కమీషనర్ ఎన్నికల ఏర్పాట్లలో తీసుకున్న బందోబస్తు చర్యలను, చెక్ పోస్టుల పనితీరును, వల్నరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో తీసుకుంటున్న చర్యలను, కౌంటింగ్ కేంద్రంలో బందోబస్తు, ఈవిఎం యంత్రాల సెక్యూరిటీ తదితర ఏర్పాట్లను వివరించారు.






# ఈ నెల 21,22 తేదీలలో శిక్షణా కార్యక్రమాలు

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్.వి.కర్ణన్



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**

జిల్లాలో ప్రిసైడింగ్ అధికారులు,సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఈ నెల 21,22 తేదీలలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్.వి.కర్ణన్ తెలిపారు. ఆదివారం నకిరేకల్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో నకిరేకల్ నియోజకవర్గనికి సంబంధించి ఎన్నికల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాల ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ పరిశీలించి రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్ తో చర్చించారు. నవంబర్ 21,22 తేదీలలో శిక్షణా తరగతులు ఉదయం 9 గంటలకు,మధ్యాహ్నం 2 గంటలకు సెషన్‌వారీగా ఆయా నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఓ.పి.ఓ.లకు ఈ నెల 25 న శిక్షణా తరగతులు ఉదయం,మధ్యాహ్నం సెషన్ లలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమకు కేటాయింపు చేసిన ఆయా తేదీలలో ఆర్డర్ ప్రకారం హాజరు కావాలని తెలిపారు.హాజరుకాని వారిపై క్రమ శిక్షణాచర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.శిక్షణా కేంద్రం నందు ఏర్పాటు చేయనున్న ఫెసిలి టేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్‌పాటిల్, తహశీల్దార్ జి.ప్రసాద్, పాల్గొన్నారు.



# చింతిస్తున్న చిరుద్యోగులు

- ముచ్చటగా మూడు నెలలు గడుస్తున్నా అందని వేతనాలు
- ఇటు ఉద్యోగి దరికి చేరని గుర్తింపు కార్డులు
- అర్థాకలితో అలమటిస్తున్న చిరుద్యోగులు

**గుండాల ప్రభాతవార్త:** అటే వేతనాలు అందక, ఇటు పదోన్నతులు పొందిన చిరుద్యోగులకకు ముచ్చటగా 3 నెలలు గడుస్తున్నా.. ఉద్యోగుల గుర్తింపు కార్డు సంఖ్య అందక పోవడంతో తీవ్ర ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఫలితంగా వేతనాలు అందక అర్థాకలితో రెవెన్యూ సిబ్బంది అలమటిస్తున్నారు. ఏళ్ళనాటి కల నెరవేరినా.. కొత్త ఉద్యోగంలో ఏరి ముచ్చటగా 3 నెలలు పూర్తయిన నయాపైసా చేతికరాక తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. విరంతా ఒకప్పుడు గ్రామ రెవెన్యూ సహాయకులు(వీఆర్ఎ), సర్వీసు క్రమబద్దీకరణతో ఎంతో సంబరపడ్డారు. తీరా ఆ సంతోషం ఇపుడు కనిపించకుండా పోయింది. ప్రభుత్వం ఆయాశాఖల్లో సర్దుబాటు చేసి 90 రోజులు గడిచినా వేతనాలు చేతికి అందక కుటుంబ పోషణకు పడరాని పాట్లు పడుతున్నారు. ఇంటి అద్దె చెల్లించలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా 67 ఏళ్లకు పైబడిన వీఆర్ఏ కుటుంబాల నుంచి కుటుంబాల నుంచి వారసులుగా చదువుకున్నవారైతే ఆయా విద్యార్థులను బట్టి జూనియర్ అసిస్టెంట్ రికార్డ్ అసిస్టెంట్ ఇతర హోదాల్లో సర్దుబాటు చేయనున్నట్లు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులో స్పష్టంగా పేర్కొంది. 70 రోజులు గడిచిపోతున్న నేటికి వీరికి ఎక్కడ ఉద్యోగ బాధ్యతలు సర్దుబాటు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. ఫలితంగా వీరి వీధి నిర్వహణ బాధ్యతలు ముందు నుయ్యి, వెనుక గొయ్యి అన్న చందనంగా తయారైంది. వీరికి సైతం 70 రోజులు గడిచిపోతున్న వేతనాలు అందించకపోతుండటంతో పండగ పూట పస్తులు ఉండాల్సిన దుస్థితి నెలకొన్నది. ఇది ఇలా ఉంటే ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 85 ద్వారా ఉమ్మడి జిల్లాకు 23, 22 పోస్టులను సర్దుబాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ కె.రామకృష్ణారావు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అందులో రెవెన్యూ శాఖలో 680, పురపాలక శాఖలో 159, ఇరిగేషన్ శాఖలో 1051, మిషన్ భగీరథలో 432 పోస్టులను సర్దుబాటు చేస్తు ఆదేశాలు జారీ అయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో రెవెన్యూ శాఖలో 70 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, 80 రికార్డ్ అసిస్టెంట్ పోస్టులుగా, 41 పోస్టులు ఆఫీస్ సబార్డినేటర్‌లుగా, ఇరిగేషన్ శాఖలో లష్కర్, హెల్పర్లుగా 205 పోస్టులు, మిషన్ భగీరథ శాఖలో 102, పురపాలక శాఖలో 46 పోస్టులు వార్డు ఇంఛార్జిలుగా సర్దుబాటు చేశారు. అదే నల్లగొండ జిల్లాలో రెవెన్యూ శాఖలో 124 జూనియర్ అసిస్టెంట్ పోస్టులుగా, 88 రికార్డ్ అసిస్టెంట్ పోస్టులుగా, 23 ఆఫీస్ సబార్డినట్టుగా, పురపాలక శాఖలో వార్డు ఇంచార్జిలుగా 62 పోస్లులుగా, ఇరిగేషన్ శాఖలో 512 మందిని లష్కర్, హెల్పర్లుగా, మిషన్ భగీరథ శాఖలో 192 పోస్టులను సర్దుబాటు చేశారు. అదే సూర్యాపేట జిల్లాలో రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్లుగా 91 పోస్టులు, రికార్డు అసిస్టెంట్‌గా 108 పోస్టులు, ఆఫీసు సభార్డినేట్ పోస్టులుగా 55 పోస్టులను, పురపాలక శాఖలో 62 పోస్టులను వార్డు ఇంచార్జిలుగా, ఇరిగేషన్ శాకలో 334 మందిని లష్కర్, హెల్పర్‌లుగా, మిషన్ భగీరథలో 138 పోస్టులను సర్దుబాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాకు సర్దుబాటు చేసిన వీఆర్ఎలను ఆయా శాఖల్లో సద్దుబాటు చేస్తూ వారికి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఆగస్టు 10న వీఆర్ఎలను ఆయా శాఖల్లో సర్దుబాటు చేస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కేటాయించిన శాఖల్లో సంతోషంగా చేరిన వారిని ఇంకా ఉద్యోగులుగా గుర్తించడం లేదు. విధుల్లో చేరి 70 రోజులు పూర్తయిన ఉద్యోగ గుర్తింపు సంఖ్య కేటాయించకపోవడంతో వారంతా అయోమయంతో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఎల సర్వీసును క్రమబధీకిరస్తూ వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తిస్తూ ఆగస్టు 8న జీఓ నెం 81ని విడుదల చేసింది. ఈ మేరకు విద్యార్హతలను బట్టి జూనియర్ అసిస్టెంట్ మొదలుకొని రికార్డు అసిస్టెంటు, బార్డినేటు, దిగువ స్థాయి గ్రేడు కలిగిన ఉద్యోగాలకు ఎంపిక చేస్తూ ఆగస్టు 10న నియామక ఉత్తర్వులు సైతం జారీ చేసింది. డిగ్రీ, పిజీ అర్హతలు ఉన్నవారిని జూనియర్ అసిస్టెంట్లుగా, పదో తరగతి, ఇంటర్ అర్హత ఉంటే రికార్డు అసిస్టెంటుగా, తొమ్మిదో తరగతి అంతకంటే తక్కువ తరగతి, నిరక్షరాస్యులకు లాస్ట్ గ్రేడ్ సర్వీస్ ఉద్యోగాల్లో సర్దుబాటు నియమించారు. వారికి జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంటు, ఆఫీసు సబార్డినేటు, చైన్మెన్లుగా సర్దుబాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో అధికారులు హడావుడిగా నియామక పత్రాలు అందజేయడం అప్పటోలన విధుల చేరికపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. అన్ని శాఖల వారిని ఒకచోటకు పలిచి రిలీవ్ ఉత్తర్వులు ఇచ్చిన రోజునే కొత్త స్థానాల్లో చేరినట్లుగా సమ్మతి పత్రాలు రాయించుకున్నారు. తాజా పరిణామాలతో పూర్వ విఆర్ఓలు దిగాలుగా ఉన్నారు. వేతనాలు రాకపోవడం ఒక సమస్య అయితే, ఎంప్లాయి ఐడీని కేటాయించకపోవడం వారిని మరింత గందర గోళానికి గురిచేస్తోంది.

